


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

సోమవారం 30 జూన్ 2025 | 9 పేజీలు



# నిరాశలో రైతన్న
## మొఖం చాటేసిన రుతు పవనాలు



**సూర్య, హుజురాబాద్**

నైరుతి రుతుపవనాలు తన ప్రభావాన్ని చూపకపోవడం, అనుకున్నంత వర్షం కురవకపోవడంతో వానాకాలం సాగు కొంత వెనకబడడంతో రైతన్న నిరాశలో ఉన్నాడు. ప్రతి ఏడాది జూన్ మొదటి వారంలో వస్తాయనుకున్న నైరుతి రుతుపవనాలు అనుకున్న సమయం కన్నా ముందే వస్తున్నాయని వాతావరణ శాఖ ప్రకటించడంతో రైతులు వానాకాలం సాగుపై ఎంతో ఆశ పెంచుకున్నారు. మే నెల చివరి వారంలో ఎండల బదులుగా వర్షాలు భారీగానే కురిసాయి. దాంతో ఈ ఏడాది వర్షాలు కురిసి పంటకు డోఖా ఉండదనుకున్నారు. రోహిణి కార్తిలో రోళ్ళు పలిగే ఎండలు ఉంటాయనుకున్న సందర్భంలో రుతుపవనాల రాక ముందుగా ఉండడంతో ఒకటి, రెండుసార్లు వర్షాలు భారీగా కురిశాయి. 2లో

# కోడెల సంరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి

### - పక్కదారి పట్టిస్తే కఠిన చర్యలు
### - కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



**సూర్య, వేములవాడ**

కోడెల సంరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. శుక్రవారం వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి సంబంధించిన తిప్పాపూర్‌లోని గోశాలలో కోడెల కోసం దరఖాస్తు చేసుకున్న రైతుల వివరాలను పరిశీలించి, అర్హులైన రైతులకు 137 జతల కోడెలను 274 జీవాలను అధికారులు రైతులకు ఆదివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గోశాల నుంచి పంపిణీ చేసే కోడెలను కేవలం వ్యవసాయ అవసరాలకు మాత్రమే ఉపయోగించాలని స్పష్టం చేశారు. వాటిని పక్కదారి పట్టిస్తే కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు కేసులు నమోదు (మిగతా 2లో)


## దుర్గాభవానీ అమ్మవారికి కరివేపాకు మాలల అలంకరణ

**సూర్య, కరీంనగర్**



కరీంనగర్ నగునూర్‌లోని శ్రీదుర్గా భవానీ ఆలయంలో జరుగుతున్న ఆషాఢ మాసం శాకంబరీ ఉత్సవాలలో భాగంగా మూడవ రోజు ఆదివారం శ్రీదుర్గా భవానీ అమ్మవారిని కరివేపాకు మాలలతో అలంకరించారు. అమ్మవారికి ఆలయ పూజరులు విశేష హారతులు, ప్రత్యేక పూజలను ఘనంగా నిర్వహించారు. భక్తులు అమ్మవారిని దర్శించుకుని ఒడిబియ్యం, చీరెసారె సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ పూజల్లో ఆలయ ఫౌండర్ చైర్మెన్ వంగల లక్ష్మన్, ఆలయ కమిటి సభ్యులతో పాటు భక్తులు పాల్గోన్నారు.






# నిరాశలో రైతన్న.... మొఖం చాటేసిన ఋతు పవనాలు

**సూర్య, హుజురాబాద్**

కొన్ని ప్రాంతాల్లో రైతులు వరి సాగు కోసం నారు మడులు సిద్ధం చేశారు. జూన్ నెల మరో రెండు రోజులు అయితే ముగుస్తుంది కానీ జూన్ నెలలో కురవాల్సిన వానలు కురవలేదు. ముందుగా వచ్చిన ఋతుపవనాల ప్రభావం కొంత కనపడ్డ ఆశించినంత లేకపోవడం రైతులు దిగాలుగా ఉన్నారు. ఎండలు ఉండే సమయంలో వానలు కురవడం, వానలు కురిసే సమయంలో వానల జాడ రాకపోవడం రైతులతో పాటు ప్రజలు కూడా ఆవేదన చెందుతున్నారు. అల్పపీడన ప్రభావం వల్ల కురిసిన వర్షాలు తప్ప రుతుపవనాల వల్ల వర్షాలు కురవలేదు. గత వారం రోజుల నుండి అడపాదడపా వర్షాలు కురవడం కొంత రైతులకు ఆశ కలిగింది. నీరు సమృద్ధిగా ఉండే ప్రాంతాల్లో ఇటీవల కురిసిన వర్షాలకు రైతులు నార్లు వేస్తున్నారు. మొన్నటి వరకు పత్తి వేసిన రైతులు వాటికి నీటి పదను లేకపోవడంతో ఇబ్బందులు పడ్డ రైతులకు ఇటీవల కురిసిన వర్షాలు కొంత ఊరట నిచ్చాయని చెప్పవచ్చు. ఏది ఏమైనా జూన్ నెల కురవాల్సిన వర్షాలు కురవకపోవడం రైతులు జూలై నెల పై ఆశలు పెంచుకున్నారు. తమ ఆశలు వరుణ దేవుడు తీరుస్తాడని ఆశగా రైతులు ఎదురుచూస్తున్నారు.



# శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి శ్రీకారం...

## - "అష్టలక్ష్మి "మాతలకు ఎనిమిది గుడుల నిర్మాణం..

**సూర్య గంభీరావుపేట**

గంభీరావుపేట మండల కేంద్రంలోనే పెద్ద వీధిగా పేరున్న సీతారాం బజార్ లో శ్రీ పద్మావతి అలివేలు మంగ సహిత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ చుట్టూ ఉన్న గోడలు కూలి జీర్ణావస్థలోకి చేరువవుతున్న స్థితిలో పునర్నిర్మాణమును చేపట్టి ఆలయ అభివృద్ధి పనులు చేపట్టినట్లు పురాతన ఆలయాల పునర్నిర్మాణ సారధి, నంది అవార్డు గ్రహిత మల్లు గారి నర్సయ్య గౌడ్తెలిపారు. మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని 1974-76 ప్రాంతంలో స్వయంభుగా బండపై వెలసిన శ్రీ ఆంజనేయ స్వామి ఆలయాన్ని పునరుద్ధరణ చేయ సంకల్పించి దానితోపాటు పూసల నరసయ్య పూసల రాములు భక్తులు కుల పెద్దలు శ్రీ పద్మావతి అలివేలు మంగ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి గుడిని నిర్మాణం చేశారు. తరువాత ఈ గుడి ప్రాంగణములో చీకోటి సత్తయ్య కుటుంబం వారు శ్రీ షిరిడి సాయిబాబా గుడిని, సంతోషి ఫైనాన్స్ వారి సహకారంతో కోటగిరి సత్యవతి రాజమౌళి వారు శ్రీ సంతోషిమాత గుడిని, శ్రీకృష్ణ యాదవ సంఘం వారి ఆధ్వర్యంలో శ్రీకృష్ణ భగవాన్ గుడిని ఏర్పాటు చేయడం వల్ల



క్రీస్తుశకం శ్రీ అనంతరామ శర్మ గారి అర్చకతంలో నిత్య పూజలతో భక్తులు ప్రతిరోజు దర్శనం చేసుకుంటూ భజనలతో తరించారు. పూసల సంఘం గౌడ సంఘం ఇతరుల ఆర్థిక సహాయంతో గుడికి ఆనుకుని ఉన్న అవసరమైన పరిసర స్థలాలను కొనుగోలు చేయడం వల్ల గుడి ప్రాంగణం విశాలంగా మారి నిర్వాహనకు అసౌకర్యంగా మారి చుట్టు గోడలు కూలి భక్తులకు ఇబ్బందిగా మారడం వల్ల గ్రామములోని ఏకైక శ్రీ వేంకటేశ్వర స్వామి గుడిని పునరుద్ధరణ చేయ సంకల్పించి, మల్లు గారి నర్సయ్య గౌడ్ సారధ్యంలో పునర్నిర్మాణ పనులు ప్రారంభించడం జరిగింది. నీ ఆలయ ఆవరణలో స్థానిక రైస్ మిల్లర్లు క్రీస్తుశేషులు గబ్బుల బాలయ్య కొత్తపెల్లి వారి సహకారంతో నిర్మాణం చేసిన కళ్యాణ మండపంలో ప్రతి



సంవత్సరం స్వామివారి కల్యాణం మహోత్సవం వైభవంగా జరుగుతుంది. యాదవ సంఘం ఆధ్వర్యంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ప్రతి ఏటా ఘనంగా జరుగుతాయి. గతంలో ఆలయ అభివృద్ధికి మందుల నరసయ్య కే రాజా గౌడ్ సాయబు గారి నర్సాగౌడులు గిర్ని కిషన్ లు సహకరించారు. శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయమును పునరుద్ధరణను చేపట్టి నిర్మాణ పనులుకు దాతలు భక్తితో సహకరించిన గలరని భక్తబృందం కోరుతున్నారు. పద్మావతి అలివేలు మంగ గుడి పునరుద్ధరణ తో పాటు ఎక్కడా లేని విధంగా గోవింద గోపాల గో సేవా మందిరం, అష్టలక్ష్మి మాతలకు ఎనిమిది గుడులు నిర్మాణంతో పాటు ఆలయం ముందు ప్రాకారం సాలారం దేవతామూర్తుల విగ్రహాలు గుడి లోపల అవసరమైన మరమ్మతులు చేస్తున్నట్లు నిర్మాణ సారధి నర్సయ్య గౌడ్ తెలిపారు.

### ఆలయ అభివృద్ధికి తమ వంతు సహకారం అందించాలి.



భవిష్యత్తులో నిత్య పూజలతో విరాజిల్లే విధంగా దాతలు భక్తులు సహకరించి పురాతన ఆలయాల పరిరక్షణలో భక్తితో అందరు భాగస్వాములు కావాలి. సనాతన ధర్మం సంరక్షణలో తమ వంతు భక్తి వితరణ చాటుకోవాలి. పూర్వీకులు మనకు ప్రసాదించిన దైవ సంపదను ఆధ్యాత్మిక జ్ఞానం భావితరాలకు సురక్షితంగా అందించాలి. ఆలయ అభివృద్ధికి తమ వంతు సహకారం అందించి తరించండి.

**- మల్లుగారి నర్సయ్య గౌడ్ , పురాతన ఆలయాల పునర్నిర్మాణ సారధి. గంభీరావుపేట**

# గురుశిష్యుల ఆత్మీయ అపూర్వ సమ్మేళనం.

**- ఆడుతూ పాడుతూ చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చెసుకున్న పూర్వవిద్యార్థులు.- సంతోషంలోనే కాదు ఆపదలోను అండగా నిలుద్దాం.**

**సూర్య చిగురుమామిడి**



చిగురుమామిడి మండలం ఇందుర్తి ప్రభుత్వ పాఠశాల 1988-1989వ 10వ తరగతికి చెందిన దాదాపు 110మంది పూర్వ విద్యార్థులు 36సంవత్సరాలకు ఒకే వేదికపై ఆదివారం కలిశారు.చిన్ననాటి స్నేహితులతో కలిసి చదువుకున్న అదే ప్రభుత్వ పాఠశాలలో సోషల్ మీడియా వేదికగా కలుసుకొని పెద్ద ఎత్తున గురుశిష్యుల ఆత్మీయ సమ్మేళనాన్ని జరుపు కున్నారు.గత జ్ఞాపకాలను గుర్తు చేసుకొని రోజంతా సంతోషంగా ఆడుతు పాడుతు గడిపారు.చిన్ననాడు చేసిన అల్లరి పనులు,గడచిన రోజులను, ప్రస్తుతం చేస్తున్న ఉద్యోగాలు, కుటుంబ పరిస్థితులు,జీవనోపాధి గురించి ఒకరినొకరు పలకరించుకున్నారు.కుటుంబ సమస్యలు,ఉద్యోగాలు,బిజీబిజీ జీవితంలోను అందరూ ఒకే చోట కలవడంతో పండగ వాతావరణం నెలకొంది.నాడు చదువు చెప్పిన గురువులను పిలిపించుకొని శాలువాలు కప్పి మెమొంటోలు అందజేసి గురువుల ఆశీర్వాదం తీసుకున్నారు.అందరూ కలిసి సహపంక్తి భోజనాలు చేసి ఉత్సాహంగా ఉల్లాసంగా గడిపారు.సంతోషంలోనే కాకుండా ఎవరికి ఎలాంటి ఆపద వచ్చిన తోచిన సహాయం చేద్దామని నిర్ణయించుకున్నారు.ఈ కార్యక్రమంలో గురువులు వెంకటయ్య,నరహరి, లక్ష్మణాచార్యులు, శివప్రసాద్, సుధాకర్, కనకయ్య, పూర్వవిద్యార్థులు మహమ్మద్ రఫిక్ హుస్సేన్, బైరెడ్డి మల్లారెడ్డి,చింతపుల రాము, వేముల రాము,నాము ఐలయ్య, పున్నం కనకయ్య,ఉల్లి చంద్రమౌళి,ఎన్నం రాజిరెడ్డి,వాణి శ్రీ,విజయలక్ష్మి, భూలక్ష్మి,మల్లేశం,చింతపూల మల్లయ్య,వేముల మురళి మోహన్,సుశ్రీత్,కాంతల లక్ష్మి, చింతపుల అశోక్,గాదె శ్రీనివాస్ రెడ్డి,గట్టు మునీదర్,కనకం లక్ష్మణ్,మెరుగు సాంబయ్య గౌడ్, గాదె శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.



# కోడెల సంరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి

(మొదటి పేజి తరువాయి)

చేస్తామని హెచ్చరించారు. పక్కాగా చూడాలని సూచించారు. వాటిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి సంరక్షించాలని కలెక్టర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో ఈఓ రాధాభాయి, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి, గోశాల కమిటీ సభ్యులు రాధా కృష్ణ రెడ్డి, పశు వైద్యాధికారులు, వ్యవసాయ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# శివాజీ నగర్ డైలీ మార్కెట్ అభివృద్ధి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

**సూర్య-గోదావరిఖని:**

పట్టణంలోని శివాజీ నగర్ డైలీ మార్కెట్ అభివృద్ధి పనులను శనివారం రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ పరిశీలించారు. టి.యు.ఎఫ్.ఐ.డి.సి ద్వారా మంజూరైన రూ.2.50 కోట్లతో చేపడుతున్న అభివృద్ధి పనులను ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా రాజ్ ఠాగూర్ మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో రామగుండం నియోజకవర్గంలో పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నట్లు వివరించారు. ఈ నిధులతో రోడ్లు, డ్రైన్ లు, షేడ్ల నిర్మాణం జరుగుతుందని తెలిపారు. ప్రజలకు మెరుగైన వాణిజ్య వాతావరణం అందించేందుకు తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. పనులు నాణ్యతతో, వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఎమ్మెల్యే సూచనలు చేశారు. అనంతరం రామగుండం బి-పవర్ హౌస్ వద్దగల ధనుర్ భాణ రామాంజనేయ స్వామి విగ్రహ నిర్మాణ ప్రదేశాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఆయన సతీమణి మనాలి ఠాకూర్ సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు.

# జాతీయ పసుపు బోర్డు కార్యక్రమానికి తరలిన రాయికల్ బీజేపీ శ్రేణులు

**సూర్య,రాయికల్**



తెలంగాణ పసుపు రైతుల నిరీక్షణలకు తెరదించుతూ, జాతీయ పసుపు బోర్డు ప్రధాన కార్యాలయం నిజామాబాద్‌లో స్థాపించబోతున్న నేపథ్యంతో ఆదివారం జరిగే ఆవిష్కరణ కార్యక్రమానికి రాయికల్ నుంచి బీజేపీ శ్రేణులు భారీ సంఖ్యలో తరలివెళ్లారు.పార్టీ నాయకుల పిలుపుతో శ్రేణులు భారీ సంఖ్యలో బస్సులు,వాహనాల్లో నిజామాబాద్ బాట పట్టగా,ఈ కార్యాలయం స్థాపన ద్వారా పసుపు రైతులకు మార్కెట్ విస్తరణ,స్థిరమైన మద్దతు ధర వంటి అంశాల్లో మెరుగైన భవిష్యత్ లభించనున్నదని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా రాయికల్ బీజేపీ పట్టణ అధ్యక్షుడు కుర్మ మల్లారెడ్డి మాట్లాడుతూ పసుపు బోర్డు స్థాపన కోసం ప్రధాని మోదీ,ఎంపీ ధర్మపురి అరవింద్,బీజేపీ ప్రభుత్వం కృషి చేస్తుందని, రైతులకు ఇది చారిత్రాత్మక విజయంగా నిలుస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ రాయికల్ పట్టణ ప్రధాన కార్యదర్శులు కునారపు భూమేష్,బన్న సంజీవ్,సుంటి గీకర్ రాము,మచ్చ నారాయణ,బోడుగం శ్రీకాంత్ రెడ్డి,కడపటి రాజేందర్, కొంగరి తిరుపతి,అల్లే నర్సయ్య,ఎల్లా గౌడ్,కడార్ల శ్రీను,గోపి,వెంకటాద్రి తదితరులు పాల్గొన్నారు.

# జులై 9న చలో సిరిసిల్ల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**- జిల్లా ప్రధాన కార్యదర్శి మీసం లక్ష్మణ్**

**సూర్య, ఇల్లంతకుంట**

జులై 9 న రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో మధ్యాహ్న భోజన కార్మికుల దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను నిర్వహించతలపెట్టిన చలో సిరిసిల్ల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా ప్రధాన కార్యదర్శి మీసం లక్షణ్ పిలిపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రంలోని ఏమ్మార్సి భవనం ఆవరణలో మధ్యాహ్న భోజన కార్మికులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జూలై 9 తారీకు జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు సన్నాహా సదస్సుకు అన్ని గ్రామాల నుండీ మధ్యాహ్న భోజన కార్మికుల ఆల్ ఇండియా పిలుపులో భాగంగానే కార్మికులందరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.మధ్యాహ్న భోజన కార్మికులకు పెండింగ్ జీతాలు, 6 నెలల కోడిగుడ్ల డబ్బులు, మెస్ ఫెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకారం మధ్యాహ్న భోజన కార్మికులకు ఇచ్చినటువంటి హామీ రూ.10 వేలు జీతాన్ని ఇస్తానని చెప్పి నేటికీ అమలు చేయలేదన్నారు. కేంద్రంలో బిజెపి మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 11 సంవత్సరాలు గడుస్తున్న




మధ్యాహ్న భోజన కార్మికులకు నెలనెలా చెల్లిస్తున్న జీతం రూ.600లతో కుటుంబాన్ని ఎలా పోషించుకోవాలో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిత్యవసర సరుకుల ధరలను పెంచి, విద్యార్థుల మిస్ చార్జీలు పెంచకుండా కాలయాపన చేస్తున్నాయన్నారు. కోడిగుడ్లు, గ్యాస్ సిలిండర్లు, గిన్నెలను పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. కనీస వేతనం నెలకు రూ. 26 వేల జీతం ఇవ్వాలని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. మధ్యాహ్న భోజన కార్మికులకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని కల్పించాలని, 60 సం.రాలు దాటిన కార్మికులందరికీ రిటైర్మెంట్ బెనిఫిట్ గా రూ.4 లక్షలు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మోడీ అధికారంలోకి వచ్చి కార్మికులకు ఉన్నటువంటి 44 కార్మిక చట్టాలకు నాలుగు కోట్లుగా విభజించి కార్పొరేట్ కంపెనీలకు అనుకూలంగా కొమ్ముకాస్తున్నటువంటి మోడీకి తగిన గుణపాఠం చెప్పాలని డిమాండ్ చేస్తూ కార్మికులకు ఉన్నటువంటి కార్మిక చట్టాలు అమలు చేయాలని మిడ్ డే మిల్స్ కార్మికులందరికీ నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. గతంలో ఎన్నో సార్లు సమ్మె చేసినప్పటికీ ప్రభుత్వ అధికారులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయకుండా కోడిగుడ్లు పెట్టాలని మేను ప్రకారంగా వండాలని అంటే మెనూ ప్రకారంగా ఒక విద్యార్థికి రూ.30 లు చెల్లించాలని డిమాండ్ చేస్తూ సమస్యలు పరిష్కారించని యెడలదేశ వ్యాప్తంగా మధ్యాహ్నం భోజనాన్ని నిలిపి సమ్మెబాటకు సిద్ధం అవుతామని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు హెచ్చరికలు చేశారు.ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికులు మమత, లత, దేవక్క, బాలమణి, రజిత, సంతోష, మంజుల, సుశీల, రాజవ్వ, లక్ష్మి, బాలమణి, నర్సవ్వ, తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచదేశాలకు మోడీ రోల్ మోడల్

**- డాక్టర్ చెన్నమనేని వికాస్ రావు**


**సూర్య, కోనరావుపేట**



ప్రపంచ దేశాలకు ప్రధాని మోడీ రోల్ మోడల్ అని బీజేపీ నేత డాక్టర్ చెన్నమనేని వికాస్ రావు అన్నారు. ఆదివారం కోనరావు పేట మండలం రామన్నపేట గ్రామంలో బిజెపి మండల అధ్యక్షుడు మీర్యాల్కర్ బాలాజీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రధాని మోడీ మన్ కీ బాత్ ప్రసంగాన్ని నాయకులతో కలిసి వీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ప్రజలంతా మోడీ పాలన కోరుకుంటున్నారని అన్నారు. మోడీ పాలనలో దేశం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందన్నారు. ప్రధాని మోడీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను బిజెపి కార్యకర్తలు ప్రజలకు వివరించాలన్నారు. యువత మోడీ బాటలో నడిచి దేశ ప్రగతికి కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ అన్నపూర్ణ, రవీందర్ గౌడ్,బాపురెడ్డి, తిరుపతి గౌడ్,అనిల్,సుదగోని సాయి కృష్ణ,ఆంజనేయులు,గుడిసె మల్లయ్య,కరుణాకర్ రెడ్డి,బుర్ర ఆంజనేయులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు నూతన కార్యవర్గం ఎన్నిక

**సూర్య, సిరిసిల్ల టౌన్**



సిరిసిల్ల పట్టణంలోని వెంకంపేట మున్నూరు కాపు సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది.ఆదివారం రోజున వెంకంపేట మున్నూరు కాపు సంఘం నూతన కార్యవర్గాన్ని జిల్లా అధ్యక్షులు బొప్ప దేవయ్య అధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.మున్నూరు కాపు గౌరవ అధ్యక్షులుగా బైరి ప్రభాకర్,అధ్యక్షులు మిద్దె శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి ఎర్రం మల్లయ్య, ఉపాధ్యక్షులు జగిత్యాల పెద్ద దేవయ్య,కోశాధికారి గోక లక్ష్మిరాజం,సహాయ కార్యదర్శి చొక్కి తిరుపతి రెడ్డిలను,కార్యవర్గ సభ్యులుగా జొగ శ్రీనివాస్, బండారి తిరుపతి,చింత కింది శ్యాం,జగిత్యాల చిన్న శ్రీనివాస్,చిచ్చుల కిషన్, పోనిశెట్టి అంజేనేయులు,కుల్ల విజయ్,ముఖ్య సలహాదారులుగా కల్లూరి మధు,గడ్డం భూంరెడ్డి,ఇరుకుల్ల భాస్కర్‌లను ఎన్నుకోవడం జరిగింది.ఎన్నికైన సభ్యులకు ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా బోప్ప దేవయ్య మాట్లాడుతూ ఈ కార్యవర్గ ఎన్నికలకు సహకరించిన మున్నూరు కాపు కుల బాంధవులకు,నూతన కార్యవర్గానికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

## 370 ఆర్టికల్‌కు వ్యతిరేకంగా పోరాడిన గొప్ప వ్యక్తి డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ

**సూర్య, బోయినపల్లి**



భారతీయ జన సంఘ్ వ్యవస్థాపకులు ఓకే దేశం, ఒకే జెండా, ఒకే అజెండా, ఒకే ఎన్నిక ఉండాలని, 370 ఆర్టికల్ కు వ్యతిరేకంగా పోరాడిన గొప్ప వ్యక్తి డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ ఆత్మ బలిదాన్ దివస్ సందర్భంగా తడగొండ లో పోచమ్మ ఆలయం వద్ద మొక్కలు నాటరు. ఈ సందర్భంగా బిజెపి మాజీ మండల అధ్యక్షులు గుడి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖార్జీ కళలను సాకారం చేస్తూ ప్రధాని నరేంద్ర మోడీ వారి ఆశయాలను కొనసాగించడం జరుగుతుంది. కాశ్మీర్ లో 370 ఆర్టికల్ రద్దు, తరువాత కాశ్మీర్ లో మన జాతీయ జెండా ఎగురావేయడం జరుగుతున్నారు, ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రెండ్ల మహేందర్, గోగురి దామోదర్ రెడ్డి,పోసు సత్యనారాయణ,గ్రామ ప్రజలు దూస లక్ష్మినారాయణ, శీలం శ్రీనివాస్ రెడ్డి, ఎర్రోజు నరేష్,మ్యాన జలందర్, మంచాల నరేష్,దయ్యల కొమురయ్య,గుడి నిఖిల్ రెడ్డి,దయ్యాల రాజమల్లు తదితరులు పాల్గొన్నారు.

## యువత క్రీడాల్లో రానించాలి


**సూర్య, చందుర్తి**




యూవత క్రీడాల్లో రానించాలని చందుర్తి మండలం ముడపల్లి గ్రామలోని క్రికెట్ క్రీడాకారులకు క్రీడా దుస్తులు పంపిణి చేస్తూ మంత్రి శ్రీధర్ బాబు యువసేన ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు భీమరాజ్ కనకరాజు అన్నారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ యువత క్రీడల్లో రాణించాలని ఖాళీ సమయాలలో ఎవరికి నచ్చిన క్రీడలో వారు సమయం కేటాయించాలని రానున్న రోజుల్లో చందుర్తి మండలం నుండి రాష్ట్రస్థాయిలో మంచి క్రీడాకారులు కావాలని అన్నారు. ఈ క్రీడాకారులను ఆదర్శంగా తీసుకుంటూ యువత మత్తుకు మందుకు బానిస కాకుండా వారి విలువైన సమయాన్ని క్రీడల పైన చూపెడితే బాగుంటుందని అన్నారు. అలాగే ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆధ్వర్యంలోఈ నెల 20న రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి మూడపల్లిలోని క్రీడా మైదానాన్ని పరిశీలించి సంవత్సరంలోపు క్రీడాకారులకు అందుబాటులోకి తీసుకొస్తామని తెలపడం జరిగింది అని గుర్తు చేశారు. ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆధ్వర్యంలో త్వరలో క్రీడా మైదానం రూపు రేకలు మారానున్నాయి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ క్లబ్ నాయకులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

**సూర్య, కోనరావుపేట**




రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలని నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు న్యాత నవీన్ అన్నారు. ఆదివారం కోనరావుపేట మండల కేంద్రంలో మండల యూత్ అధ్యక్షుడు బండి ప్రభాకర్ ఆధ్వర్యంలో యూత్ కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ నాయకత్వంలో నియోజకవర్గ వ్యాప్తంగా పార్టీ బలోపేతానికి కృషి చేసేందుకు యూత్ కాంగ్రెస్ ముందుండాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా కృషి చేయాలన్నారు.

## పీఎం మాన్ కీ బాత్ పోగ్రాం వీక్షించిన మండల బీజేపీ శ్రేణులు

**సూర్య,ముస్తాబాద్**




ప్రధాని మోదీ మన్ కీ బాత్ ప్రసంగాన్ని మండల బీజేపీ నాయకులు, మండల పార్టీ అధ్యక్షు డు సౌల క్రాంతి ఆధ్వర్యంలో కార్యకర్తలు ఆదివారం వీక్షించారు.మండల బీజేపీ ప్రధాన కార్యదర్శి ఎదునూరి గోపికృష్ణ నివాసంలో మన్ కీ బాత్ కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసార ఏర్పాటు చేశారు.11 ఏళ్ల బిజెపి పాలనలో సాధించిన వికసిత్ భారత్ అంశాలపై ప్రధాని మోడీ ప్రసంగాన్ని బీజేపీ శ్రేణులు ఆలకించారు.సమావేశంలో మండల అధ్యక్షులు సౌల క్రాంతి,మండల ప్రధానకార్యదర్శి ఎదునూరి గోపికృష్ణ,మహేశ్వరీ, జిల్లా అధికార ప్రతినిధి మల్లారపు సంతోష్ రెడ్డి, మెంగని మహేందర్, కోల కృష్ణ, ఉపాధ్యక్షులు తిరుపతి, మహేష్, మీస శంకర్ పాల్గొన్నారు.



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

జగిత్యాల

సోమవారం 30 జూన్ 2025




# అంబేద్కర్ అందరి వాడు...

## - ప్రతి ఆదివారం అంబేద్కర్ స్మరణంలో అదనపు కలెక్టర్ బి ఎస్ లత

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

అంబేద్కర్ అందరివాడు దయచేసి కొందరి వారిగా ఆలోచన చేయద్దని అదనపు కలెక్టర్ బి ఎస్ లత అన్నారు. జగిత్యాల జిల్లాలో కేంద్రంలో ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్, హైదరాబాద్ కార్యవర్గసభ్యుడు, డిక్కి జిల్లా కోఆర్డినేటర్ నల్ల శ్యామ్ ఆధ్వర్యంలో నిర్వహించే ప్రతి ఆదివారం అంబేద్కర్ మరణం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారత రాజ్యాంగం విలువ మనం సమాజంలోని చాలా మందికి తెలియకపోవుట బాధాకరం అని అన్నారు. తప్పుడు కేసులు, అన్యాయానికి గురైనపుడు న్యాయం కోసం గౌరవ న్యాయస్థానానికి వెళ్లుతారు. ఆ హక్కు కల్పించింది రాజ్యాంగం అని అన్నారు. భారత సమాజంలో ఎక్కువ సంఖ్యలో ఎస్సి, ఎస్టి బిసి జనాభా ఉందని ఆనాటి పరిస్థితుల్లో వివక్ష, అవకాశాలు లేకపోవుట మూలనే అంబేద్కర్ రిజర్వేషన్ అనే రక్షణను రాజ్యాంగంలో ఎర్పాటు చేసారని గుర్తు చేశారు. మొదటగా బీసీ రిజర్వేషన్స్ కల్పించాలని వారు కోరారు. చరిత్ర తెలియకుండా అంబేద్కర్ ఆలోచనలను అర్థం చేసుకోకుండా ఒక జాతికి



పరిమితం చేయద్దని కోరారు. దేశంలో అందరు కుల మతాలకు అతితంగా కలిసి సోదరా భావంతో కలల కన్నారని అది సాధిస్తే భారతదేశం ప్రపంచంలో ఇప్పుడు ఉన్న స్థాయి నుంచి అత్యున్నత స్థాయి చేరుకుంటుందని అభిప్రాయపడ్డరు. యువత వారి ఆదర్శలను చరిత్రను తెలుసుకొని మంచి పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈరోజు మనం ఇక్కడ మాట్లాడుకుంటున్నాం అంటే భారత రాజ్యాంగం కల్పించిన హక్కు అని తెలిపారు. ఈ సందర్భంగా బి ఎస్ లత స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్‌గా పదోన్నతి పొందిన సందర్భంగా పుష్పగుచ్చమ్‌తో కార్యక్రమ నిర్వాహకులు నల్ల శ్యామ్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మద్దెల నారాయణ, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఉపాధ్యక్షులు నకుమాళ్ళ లక్ష్మీనారాయణ, ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం ఉపాధ్యక్షులు చిత్తారి ప్రభాకర్, మాల మహానాడు ఆఫ్ ఇండియా జిల్లా అధ్యక్షులు నక్క విజయ్, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి గిద్దే శంకరయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి మాల మహానాడు ఆఫ్ ఇండియా అనంతుల కాంతారావు తెలంగాణ శక్తి ఎడిటర్, తక్కల్ల దేవయ్య మట్టి పూలు ఎడిటర్, దాసరి లచ్చయ్య మాజీ సర్పంచ్ పల్లె రమేష్ ఉపాధ్యక్షులు తెలంగాణ మాల మహానాడు ఆఫ్ ఇండియా పల్లె రవి, దసండ్ల కమలాకర్, కండ్లే లక్ష్మణ్, బత్తుల ప్రదీప్, ముద్దామల్ల గంగాధర్, సుంకరిపెల్లి అశోక్, పోనగంటి రాజయ్య, తూము వెంకటేష్, బొల్లం ప్రభాకర్, ఆకోజు శ్రీధర్, దాసరి ప్రదీప్, నల్ల సురేష్, డి జె లక్ష్మి నారాయణ, బొంకంటి రవి, సమల్ల నరేష్, జవ్వాజి శంకరయ్య, చెనల్ల సుమన్ పాల్గొన్నారు.

## పోచమ్మ తల్లికీ భోనాలు

**- గ్రామ దేవతలకు మెక్కులుచెల్లించిన అభివృద్ధి కమిటీ**

**సూర్య ఇబ్రహీంపట్నం**



జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని వేములకుర్తి గ్రామ అభివృద్ధి కమిటీ 16 కుల సంఘాల సభ్యుల అధ్వర్యంలో అదివారం పోచమ్మ తల్లి, గ్రామ దేవతలకు మొక్కులను చెల్లించు కున్నారు. ఈసందర్భంగా గ్రామంలోని ప్రధాన రహదారులలో గంగపుత్ర సంఘం గోల్లెం వేయగా అమ్మవారికీ బోనాలు, చిర, సార తదితర వస్రాలు, పుజసామగ్రిని ఎదుర్కొంటు వెళ్ళారు. పలు చోట్ల పోతరాజుల విన్యాసాలు అబురపరిచాయి. వర్షాలు సంవృదిగా కురవలని పిల్లా పాప చల్లగా ఉండాలని భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు గుమ్మల గంగన్న,ఉపధ్యక్షుడు దుంపెట మహేష్, కోశాదికారి పుప్పాల అశోక్,రెటర్ సందుపట్ల వేణుగోపాల్, అభివృద్ధి కమిటీ కార్యవర్గ సభ్యులు కల్లెడ నరేంధర్,బెజ్జరపు శ్రీనివాస్, అరె మల్లయ్య, లంక సురేష్, అక్కపెల్లి రాజేంధర్, మాలేపు రాకేష్, గోడిసెల వెంకటేష్, రెడ్డవేన రాజశేఖర్, బస రాజమల్లు,పట్నం రాములు,అల్లెపు చిన్న నర్సయ్య,ఇజాపు రాజగంగారాం,పోతరాజులు ముఖేష్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## అమిత్ షా పర్యటనను విజయవంతం చేయడానికి తరలిన బీజేపీ కార్యకర్తలు

**సూర్య బీర్పూర్**



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలంలో బిజేపి మండల అధ్యక్షులు అడేపు నర్సయ్య ఆధ్వర్యంలో నిజామాబాద్‌లో జరగబోయే అమిత్ షా పర్యటనను విజయవంతం చేయా డానికి మండలంలోని కార్యకర్తలు రైతులతో కలిసి వెళ్ళినారు. ఈ సందర్భం గా మాట్లాడుతూ ఇందూరు జిల్లాకి పసుపు బోర్డు కేంద్రీయ కార్యాలయాన్ని ప్రకటించి ఈ రోజున కేంద్రీయ కార్యాలయం ప్రారంభోత్సవానికి కేంద్ర హెూం మంత్రి అమిత్ షా వస్తున్నారని ప్రారంభం అనంతరం పాలిటెక్నిక్ కాలేజ్ గ్రౌండ్లో రైతు సమ్మేళనం బహిరంగ సభల్లో పాల్గొంటారని తెలి పారు. మండలంలోని రైతులు ప్రజలు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి తరలి వెలుతున్నం అని అన్నారు. 40 సంవత్సరాల రైతుల చిరకాల కాంక్షనీ నెరవేర్చిన భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా, ఇందూరు పాంర్లమెంట్ సభ్యులు అరవింద్ ధర్మపురి, జాతీయ పసుపు బోర్డ్ చైర్మన్ పల్లె గంగారెడ్డి, కి బీర్పూర్ మండల ప్రజలు రైతులు కార్యకర్తల పక్షాన ధన్య వాదములు తెలిపినారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ఇన్చార్జి పాత రమేష్, ఘర్శకుర్తి రమేష్, శ్రీనివాస్,సీపతి రమేష్, భూపతి నరసింగం, మామిడిపల్లి లింగన్న, బండారి రవి, శీలం భూమేష్, బద్దెల గంగారాజం, వివిధ గ్రామాల రైతులు వివిధ మోర్చల నాయకులు,కార్యకర్తలు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గ్రామ దేవత పెద్ద పోచమ్మకు బోనాలు

**సూర్యరాయికల్**



రాయికల్ పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర విశ్వబ్రాహ్మణ మనమయ సేవా సంఘం ఆధ్వర్యంలో గ్రామ దేవత పెద్ద పోచమ్మకు బోనాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు గాజోజి మురళి,ప్రధాన కార్యదర్శి ఏనుగుర్తి శంకర్,కోశాధికారి గట్టుపల్లి నరేష్ కుమార్, ఉపాధ్యక్షులు సంకోజి అశోక్, పిప్పోజీ మహేందర్ బాబు, సంఘ సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పోచమ్మ బోనాల జాతర

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల పట్టణ విశ్వకర్మ సంఘం వారి ఆధ్వర్యంలో పోచమ్మ తల్లి బోనాల జాతర ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తాజా మాజీ మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ మహిళలతో కలిసి డప్పు చప్పుల్ల మధ్యలో బోనం ఎత్తుకున్నారు. సరైన సమయంలో వర్షాలు కురిసి పంటలు సమృద్ధిగా పండాలని రైతులు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని పోచమ్మ తల్లి కృప కటాక్షము అందరిపై ఎల్లపుడు ఉండాలని జగిత్యాల జిల్లా ప్రజలు సుభిక్షంగా ఉండాలని పోచమ్మ తల్లిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో టీవీ సత్యం, రమణ, బండ శంకర్, రవి, విశ్వకర్మ సంఘం కార్యవర్గ సభ్యులు, మహిళలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో ప్రత్యేక పల్లకి సేవ

**సూర్య జగిత్యాల అర్బన్**



జగిత్యాల జిల్లా కేంద్రంలోని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో ఆదివారం శ్రీ సూర్య భగవానుకి, ప్రత్యేక పూజల అనంతరం ప్రత్యేక పల్లకి సేవ నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ ఆదివారం సూర్య భగవానుని ప్రత్యేక దినం, ఆదివారం హిందూ సాంప్రదాయంలో సూర్య భగవానుని (సూర్యుని)కి అంకితమైన పవిత్రమైన రోజు అన్నారు. ఈ రోజు సూర్యదేవుని ఆరాధించడం వల్ల ఆరోగ్యము, ఆయుష్మానుభవం, విజయం, ధనం, ప్రసిద్ధి లభిస్తాయని విశ్వాసం ఉంది అన్నారు. సూర్యదేవుని వారమంతట్లో మొదటి రోజు అయిన ఆదివారం ఆరాధిస్తారని వివరించారు. ఈ కార్యక్రమంలో ఫౌండర్ & చైర్మెన్ వడ్ల గట్ట రాజన్న, మేనేజింగ్ ట్రస్టి గట్టు రాజేందర్, శ్రీధర్, రాజేష్ అర్చకులు చిలక ముక్కు విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## స్మశాన వాటికకు బోరు బావి మంజూరు

**సూర్య-కథలాపూర్**

మండలంలోని తక్కల్లపల్లి దమ్మవాడ స్మశాన వాటికకు బోరు బావి మంజూరు అయినట్లు ఆదివారం బిసి సెల్ మండల అధ్యక్షుడు అల్లకొండ లింగం గౌడ్ తెలిపారు. వారం రోజుల క్రితం ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ను కలిసి స్మశాన వాటికలో బోరు బావి మంజూరు కావాలని కోరగా వెంటనే స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడి మంజూరు ఇప్పించారని తెలిపారు. ఈ సందర్భంగా ఆయనకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

## దివ్యాంగుల ఉచిత ఉపకరణాల దరఖాస్తు గడువు జులై 5 వరకు పెంపు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

రాష్ట్రంలో దివ్యాంగులకు ఉచితంగా అందించే ఉపకరణాల కోసం దరఖాస్తు దాఖలు చేసుకునేందుకు గడువు జులై 5 వరకు పొడిగించినట్లు జిల్లా సంక్షేమశాఖ అధికారి డా బోనగిరి నరేష్ తెలిపారు. దివ్యాంగులకు ద్విచక్రవాహనాలు, వ్యాపార వాహనాలు, వినికిడి పరికరాలు, వాకింగ్ స్టిక్స్, వీల్‌చైర్లు తదితర ఉపకరణాలు ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు పేర్కొన్నారు. దివ్యాంగ అభ్యర్థుల నుంచి వచ్చిన విజ్ఞప్తుల మేరకు జులై 5 వరకు దరఖాస్తు గడువు పెంచామని, అర్హులైనవారు టీజీఓబీఎంఎంఎస్ వెబ్‌సైట్లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

## మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్

**సూర్య కొడిమ్యాల**



కొడిమ్యాల మండలంలోని నమిలికొండ గ్రామానికి చెందిన చెలిమల మహేందర్ మృతి చెందగా వారి కుటుంబ సభ్యుల ను పరామర్శించి పార్థివ దేహానికి నివాళులుర్పించారు. అనంతరం మాజీ శాసనసభ్యులు సుంకే రవిశంకర్ మృతుని కుటుంబీకులకు 5000 రూపాయలను దహన సంస్కారాల నిమిత్తంఅందజేశారు. పునుగోటి కృష్ణారావు 2000/- రూపాయలను మృతుని కుటుంబీకులకు అందజేశారు. తాజా మాజీ మల్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ కోరండ్ల నరేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్‌లు శివ ప్రసాద్ రెడ్డి, అనిత, నరేష్ తదితర నాయకులు పాల్గొన్నారు.



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
పెద్దపల్లి
సోమవారం 30 జూన్ 2025 5


## వరుణ దేవా కరుణించవా...
### - గ్రామ దేవతలకు ట్రాక్టర్ యూనియన్ ఆధ్వర్యంలో జలాభిషేకం

**సూర్య, జూలపల్లి**



వరుణ దేవా కరుణించవా.. రైతుల గోస తీర్చవా అంటూ గ్రామ దేవతలకు ట్రాక్టర్ యూనియన్ ఆధ్వర్యంలో ఆదివారం రైతులతో కలిసి జలాభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సంవత్సరం జూన్ ప్రారంభంలోనే రుతుపవనాలు ముందస్తుగా రావడంతో హర్షించిన రైతులు సాగు పనులు ప్రారంభించారు. చాలా మంది రైతులు ముందస్తు వర్షాలు కురువడంతో సాగుకు భూములు చదును చేసి వర్షాలు కురుస్తాయనే ఆశతో విత్తనాలు నాటిన పత్తి రైతులు వరుణుడు ముఖం చాటేయడంతో ఇబ్బందులు పడుతున్నారు. కొందరు రైతుల చెలలో మొలిచిన మొక్కలు ఎండల వేడికి అల్లిపోయి ఎండిపోవడం అలాగే సరైన వర్షం పడక విత్తనాలు మొలకెత్తక పోవడంతో మరల దుక్కులు చదును చేసి అచ్చు వేసి విత్తనాలు కూడా వర్షం పడకపోవడంతో కొంత మంది బోర్లు,బావులు ఉన్న రైతులు స్పింక్లర్లు, డ్రిప్ పైపులతో నేలను తడుపుతున్నారు. విత్తనాలు మొలకెత్తేందుకు నానా తంటాలు పడుతున్నారు. వర్షం కోసం వెయ్యి కండ్లతో ఎదురు చూస్తున్నారు. ఈ వానాకాలంలో ఆలస్యంగా రుతుపవనాలు రావడంతో అక్కడక్కడా మాత్రమే వర్షాలు కురిసాయి. అయితే విత్తనాలు విత్తిన నాటి నుంచి నేటి వరకు వర్షాలు కురవకపో వడంతో విత్తనాలు పొట్లి పోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షాకాలం ప్రారంభ దశలో ముందు మురిపించిన వర్షం.. ఆపై మిన్నకుండి పోయింది. దీంతో పంట చేలో మొలకలకు బదులుగా రైతుల గుండెల్లో కరువు రక్కసి కాటేస్తుందన్న భయం పరుగెడుతుంది. పంటల సాగుల కోసం అప్పులు తెచ్చి పెట్టామని ఎలా తీర్చాలని దిగాలు పడుతున్నారు. ప్రతిరోజు రైతులందరూ ఆకాశం వైపు చూస్తూ వానమ్మ వానమ్మ ఒక్కసారైన వచ్చి పోయే వానమ్మ అంటూ కంట పడిన దేవుళ్లను మొక్కుతున్నారు. రైతుల మొరను విని వాన దేవుడు కరుణించాలని.. వర్షాలు సమృద్ధిగా కురువాలని పూర్వం కాలం నుండి అనాధిగా వస్తున్న హిందు ఆచారం ప్రకారం గ్రామ దేవతలకు జలాభిషేకాలు చేస్తే వర్షాలు పడతాయని ఆశతో రైతులు గ్రామంలోని ఆలయాలలో జలాభిషేకాలు చేసి నైవేద్యాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ట్రాక్టర్ యూనియన్ అసోసియేషన్ అధ్యక్షుడు గడ్డం మల్లారెడ్డి, సభ్యులు,రైతులు కొప్పుల మహేష్ కోరే శ్రీనివాస్, నాడేం శ్రీధర్,మల్లెత్తుల కనకయ్య, ఆవుల కుమారస్వామి,శ్రీనివాస్,మారం రాజు,కళ్లెం కృష్ణాకర్ రెడ్డి, బొంగాని శ్రీనివాస్, మల్లెత్తుల సూర్య రాజు,ఆవుల రాజు,కొమ్మ సతీష్,ఇరుమల్ల రాములు, ఎల్కపెల్లి లచ్చయ్య, కొమురయ్య,బండారి శంకర్,రవి,బొప్పనపల్లి చంద్రయ్య,రవి,కళ్లెం ప్రతాపరెడ్డి,రవీందర్ రెడ్డి, బండి రాజయ్య,కొమ్మ ఐలయ్య పాల్గొన్నారు.

## పేదల అభ్యున్నతి కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం ఎమ్మెల్యే విజ్జన్న

**సూర్య, ఓదెల**

మండలంలోని పలు గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు 235 నూతన రేషన్ కార్డులు,27 మంది లబ్ధిదారులకు 27,03,132/- రూపాయల కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు, 52 మంది లబ్ధిదారులకు 19,70,500/- రూపాయల విలువ గల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను స్థానిక నాయకులతో కలిసి అందజేసిన పెద్దపల్లి శాసన సభ్యులు చింతకుంట విజయరమణ రావు ముందుగా జిలకుంట గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణానికి 10 లక్షల రూపాయలతో శంకుస్థాపన చేసిన ఆయన మాట్లాడుతూ పేదల అభ్యున్నతే కాంగ్రెస్ ప్రభుత్వం చేయమని ఆయన అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం రేషన్ కార్డులను అందజేసినట్లు తెలిపారు. రేషన్ కార్డు ద్వారా పంపిణీ చేసే బియ్యంపై పేద కుటుంబాలు ఆధారపడి ఉన్నాయని, వారికి బీఆర్ఎస్ ప్రభుత్వం అన్యాయం చేసిందన్నారు. తెల్లరేషన్ కార్డు ఉన్న పేదలకు సన్న బియ్యం ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది అని గుర్తు చేశారు. ఓదెల గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తున్నామని ఆయన అన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్వో ధీరజ్ కుమార్ మండల అధికారులు, కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి సింగిల్ విండో చైర్మన్, అల్ల సుమన్ రెడ్డి, మాజి మార్కెట్ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్, రెడ్డి రజినీకాంత్, గోపు నారాయణ రెడ్డి, ఆకుల మహేందర్, చింత రెడ్డి విజేందర్ రెడ్డి, పిట్టల రవి, చికట్ల మొండయ్య, గుండేటి మధు, నాగపూరి రవి, పుప్పాల శెంకర్, చొప్పరి రాజయ్య, బైరి రవి గౌడ్, అంకం రమేష్, నిర్ల శ్రీనివాస్, సిరిశెట్టి రాహుల్, అంబాల కొమురయ్య, బొంగేని శ్రీనివాస్, డైరెక్టర్లు, మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## సుల్తానాబాద్‌కు అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు మంజూరు

**సూర్య- సుల్తానాబాద్**




సుల్తానాబాద్‌కు అదనపు జూని యర్ సివిల్ జడ్జి కం అదనపు జ్యుడిషయల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టును ప్రభుత్వం మంజూరి చేసింది. ఈ మేరకు ప్రభుత్వ ఉత్తర్వు సంఖ్య 43, తేదీ: 27.06. 2025 ద్వారా సుల్తానా బాద్ కు అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టును రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేస్తూ ప్రభుత్వ న్యాయ శాఖ కార్యదర్శి రేండ్ల తిరుపతి ఉత్తర్వులు జారీ చేశారు. సుల్తానాబాద్ కు అదనపు కోర్టు మంజూరీ చేయడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణ రావులకు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మేకల తిరుపతి రెడ్డి, ప్రధాన కార్యదర్శి బోయిని భూమయ్య, ఏజీపీ దూడం ఆంజనేయులు, న్యాయవాదులు గూడెపు దివాకర్ రావు, పబ్బతి లక్ష్మీ కాంత రెడ్డి, ఆవుల లక్ష్మీరాజం, మాదూరి ఆంజనేయులు, ఆలూరి శ్రీనివాసరావు, భూసారపు బాల కిషన్ ప్రసాద్, ఆకారపు సరోత్తం రెడ్డి, పడాల శ్రీరాములు, వొడ్నాల రవీందర్ తో పాటు పలువురు సుల్తానాబాద్ బార్ అసోసియేషన్ న్యాయ వాదులు రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

## సంతాపం తెలిపిన లయన్స్ క్లబ్ సభ్యులు

**సూర్య, సెంటినరీ కాలనీ**



లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ మీడియా ఇంచార్జి, రత్నాపూర్ మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమ-పీవీ రావు తండ్రి కొండు సత్యనారాయణ అనారోగ్యంతో శివైక్యం చెందగా ఆదివారం వారి స్వగృహం నందు లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ సభ్యులు పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు మొల్మురి శ్రీనివాస్, ఉపఅధ్యక్షులు కళాధర్ రెడ్డి, కార్యదర్శి అబ్బు కేశవ రెడ్డి,కోశాధికారి శ్రీపాద రావు, డైరెక్టర్, మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణారెడ్డి, ఎల్లంకి రామారావు, సభ్యులు పరమకుశం శ్రీనివాస చారి, కొలిపాక సత్తయ్య,దొంతుల సురేష్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా రామ్ నగర్‌కు చెందిన యూత్ నాయకులు పెద్దలు వారి కుటుంబాన్ని పరామర్శించి సంతాపం వెలబుచ్చారు. రత్నాపూర్ గ్రామానికి చెందిన యువజన నాయకులు,వివిధ పార్టీల నాయకులు,మహిళలు మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమను కలిసి తమ సంతాపాన్ని వెలబుచ్చారు సెంటినరీ కాలనీ టీబీజీకేఎస్ నాయకులు తమ సంతాపాన్ని వెలిబుచ్చారు. రామగిరి ప్రెస్ క్లబ్ సభ్యులు కూడా తమ సంతాపాన్ని వెళ్లబుచ్చారు.

## క్రికెట్ పిచ్... మేము సైతం...

**సూర్య, సెంటినరీ కాలనీ**



సెంటినరీ కాలనీ రాణి రుద్రమదేవి స్టేడియంలో క్రికెట్ పిచ్ పై ఆదివారం శునకాలు (కుక్కలు) సేదతీరాయి. పిచ్ పొడిగా ఉండడం, వాతావరణం చల్లగా ఉండటంతో కుక్కలన్నీ పిచ్‌పై సేద తీరు తున్న సంఘటన 'సూర్య క్లిక్' చేసింది.

**పీవీరావు, సెంటినరీ కాలనీ**

## దేవాలయ హుండీలో విదేశీ డాలర్స్

**సూర్య, కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని మొట్లపల్లి గ్రామంలో లక్ష్మీ గణపతి సితా రామచంద్ర సుబ్రహ్మణ్య స్వామి దేవాలయం హుండీ లెక్కింపులో విదేశీ డాలర్లు దర్శనమిచ్చాయి. ఆలయ వార్షికోత్సవ సందర్భంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఆ సందర్భంలో విదేశీ డాలర్లు ఉండిలో వేశారు. ఆదివారం ఆలయ చైర్మన్ దోమ్మటి రవి గ్రామస్తుల సమక్షంలో ఉండి లెక్కింపు చేపటగా అందులో విదేశీ డాలర్లు దర్శనమిచ్చాయి. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు తుల మనోహర్ రావు, గోనే శ్యామ్,వైస్ చైర్మన్ జంగా ప్రభాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి మోహన్ రెడ్డితోపాటు ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## రామగుండంలో MLA రాజ్ ఠాకూర్ ముఖ్య అతిథిగా మైసమ్మ బోనాల జాతర

**సూర్య, యైటింక్లైన్ కాలనీ**



అదివారం రోజున రామగుండం స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాల యంలో ఘనంగా నిర్వహించిన మైసమ్మ బోనాల జాతరలో రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ ముఖ్య అతిథిగా పాల్గొ న్నారు. ఆలయ ప్రాంగణానికి చేరుకున్న ఆయన, మైసమ్మ తల్లి గుడిలో కొబ్బరికాయ కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతి ఏడాది ఆషాఢ మాసం సందర్భంగా జరిగే ఈ బోనాల పండుగను ఎమ్మెల్యే భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ యొక్క సంప్రదాయాలకు ప్రతిరూపమైన బోనాల పండుగ ప్రజల అష్టైశ్వర్యాలకు సంకేతం. మైసమ్మ తల్లిని పూజించడం, బోనాలను సమర్పించడం మన సాంస్కృతిక గొప్పతనాన్ని చాటుతున్నాయి,అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సతీమణి మనాలి రాజ్ ఠాకూర్, ప్రజాప్రతినిధులు, మహిళా సం ఘాల నాయకులు, పార్టీ నాయకత్వం, కార్యకర్తలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయ ప్రాంగణం సంప్రదాయ సంగీతం, డప్పులు, శివన్నల ఊరేగింపులతో ఉత్సాహంగా మారింది. కార్యక్రమం విజయవంతంగా నిర్వ హించిన నిర్వాహకులను ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. మైసమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలు ఆనందంగా, ఆరోగ్యంగా, అభివృద్ధిగా ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో బొంతాల రాజేష్, ముస్తాప, గుండేటి రాజేష్, చక్రపాణి,సర్రాయా నాయక్,అవినాష్, సతీష్, సంపత్, శంకర్ పాల్గొన్నారు.

## టిబిజికెఎస్ నాయకుడిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

**సూర్య, సెంటినరీ కాలనీ**



సెంటినరీ కాలనీ టీబీజీకేఎస్ నాయకులు గిటుకు శ్రీనివాస్‌ను మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు పరామర్శించారు. హైదరాబాద్‌లోని రెనోవా ఏఐజీ హాస్పిటల్ స్వల్ప అనారోగ్యంతో చికిత్స పొందుతున్నారు. వారిని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితులు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో రామగిరి మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# యాదవుల ఆత్మగౌరవ సభను విజయవంతం చేయండి

**- హైదరాబాద్ ఇందిరా పార్క్ దర్నా చౌక్ కు వేలాధిగా యాదవులు తరలిరండి**

**- మండల యాదవ సంఘం అధ్యక్షుడు దోమకొండ కృష్ణ కాంత్ యాదవ్**

**సూర్య గంభీరావుపేట**

నేడు సోమవారం ఉదయం 11గంటలకు హైదరాబాద్ ఇందిరా పార్క్ ధర్నా చౌక్ దగ్గర జరిగే యాదవ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో యాదవుల ఆత్మగౌరవ సభను విజయవంతం చేయాలని గంభీరావుపేట మండల యాదవ సంఘం అధ్యక్షుడు దోమకొండ కృష్ణ కాంత్ యాదవ్ పిలుపునిచ్చారు. ఆదివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. దేశంలో రాష్ట్రంలో బీసీల్లోనే అత్యధిక జనాభా కలిగిన యాదవులకు మంత్రి పదవి నామినేట్ పోస్టులు కేటాయించకపోవడం తీవ్ర అవమానకరమని మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ఎంతో త్యాగం చేసిన యాదవులకు న్యాయమైన వాటా దక్కాల్సిన అవసరం ఉందని అన్నారు. రాజ్యాలను ఏలిన చరిత్ర కలిగిన యాదవులు పోరాటం చేయకపోతే భవిష్యత్ తరాలకు తీరని అన్యాయం చేసినట్లు అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంత అన్యాయం జరుగుతుంటే యాదవులు మౌనంగా ఉండటం బానిసలతో సమానమని మన హక్కుల కోసం మనం పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. మన న్యాయమైన వాటా కోసం నేడు జరిగే ఇందిరా పార్క్ దగ్గర జరిగే యాదవుల ఆత్మగౌరవ సభను పార్టీలు సంఘాలకు అతీతంగా పెద్ద ఎత్తున మండల గ్రామీణ ప్రజలు తరలివచ్చి జయప్రదం చేయాలని మండల యాదవ సంఘం అధ్యక్షుడు దోమకొండ కృష్ణ కాంత్ యాదవ్ విజ్ఞప్తి చేశారు.



ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి బొంగు మల్లేశం యాదవ్, కోశాధికారి గొడుగు దేవయ్య యాదవ్ ఉపాధ్యక్షులు చంద్రం యాదవ్, చెరుకూరి అనిల్ యాదవ్, అగతి పోశయ్య యాదవ్, చేకూరి మహేష్ యాదవ్, కార్యవర్గ సభ్యులు మండే శ్రీనివాస్ యాదవ్ కావేటి బాలమల్లు యాదవ్ గణపురం బిక్షపతి యాదవ్ పెంబర్తి వెంకటి యాదవ్ నాయిని రమేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

**పద్మశాలి కులోన్నతి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో**

## పద్మశాలి వధూవరుల పరిచయ వేదిక

**సూర్య కోరుట్ల టౌన్**




జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలో పద్మశాలి కులోన్నతి సంక్షేమ సంఘం వారి ఆధ్వర్యంలో పద్మశాలి వధూవరుల పరిచయ వేదిక ఆదివారం మార్కండేయ కళ్యాణ భవనంలో నిర్వహిం చారు.అధ్యక్షులు గుంటుక ప్రసాద్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభిం చారు.ఇట్టి కార్యక్రమంలో పలు గ్రామాలు,మండలాల నుండి 150 మంది అమ్మాయిలు,అబ్బాయిలు పాల్గొన్నారు. బొమ్మ కంటి తిరుపతి తన 50వ వధూవరుల పరిచయ వేదికగా కోరుట్లలో నిర్వహించారు.ఈ కార్యక్రమ ంలో TRPS వర్కింగ్ ప్రెసిడెంట్ జగిత్యాల జిల్లా పద్మశాలి సంఘ అధ్యక్షు లు రుద్ర శ్రీనివాస్, TRPR కార్యదర్శి జిల్లా ధనుంజయ్,తాజా మాజీ కౌన్సిలర్లు ఎంబేరి నాగభూషణం,జిందం లక్ష్మీనారాయణ,ఆడెపు మధు, గడ్డం మధు,జిల్లా దీపారాణి,మచ్చ కవిత,పోపా అధ్యక్షులు అందె శివ ప్రసాద్,MEO గంగుల నరేషం,పిస్సంశెట్టి భానుమూర్తి,గడ్డం రాజేంద్ర ప్రసాద్,చెన్న విశ్వనాథం, కటుకం జగదీశ్వర్,రేగుంట అశోక్,రేగుంట రాజేంద్రప్రసాద్,ఆడెపు నరేష్,రాయికల్ పట్టణ తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ మోర హన్మాండ్లు, రాయికల్ పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు తాటిపాముల విశ్వనాథం, ప్రధాన కార్యదర్శి మామిదాల లక్ష్మీనారాయణ, కోరుట్ల పద్మశాలి సంఘ ప్రధాన కార్యదర్శి బండ్ల రవికుమార్,సహాయ కార్యదర్శి గోసికొండ కుమారస్వామి,కోశాధికారి అందె రాజ్ కుమార్, కార్యవర్గ సభ్యులు ఎక్కలదేవి రాంచందర్,నల్ల ప్రశాంత్,పడాల గణేష్ ,యువత ఉపాధ్యక్షులు బండి సురేష్,ప్రధాన కార్యదర్శి చింతకింది ప్రేమ్, సహాయ కార్యదర్శి రాదం మహేందర్ కార్యవర్గ సభ్యులు బైరి ఆనంద్ భీమనాతి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

**ఖని' బులియన్, జ్యువెలర్స్ అసోసియేషన్**

## అధ్యక్షులు గా గుగ్గిళ్ళ రవీంద్రాచారి

**సూర్య-గోదావరిఖని**





పట్టణ బులియన్, జ్యువెలర్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా గుగ్గిళ్ళ రవీంద్రా చారి, ప్రధాన కార్యదర్శి గా పల్లెర్ల శ్రీనివాస్ ఎన్నికయ్యారు. శుక్రవారం రాత్రి పట్టణంలోని ఒక బ్యాంకెట్ హాల్ లో జరిగిన ఆ అసోసియేషన్ ఎన్నికల్లో అధ్యక్షులుగా రవీంద్ర చారి, ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాస్ బ్యాలెట్ పద్ధతిలో నిర్వహించిన ఓటింగ్ లో మెజారిటీ ఓట్లు రావడంతో వారు గెలుపొందారు. అనంతరం నూతనంగా ఎన్నికైన అధ్యక్ష, కార్యదర్శులు మిగతా కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. వర్కింగ్ ప్రెసిడెంట్ గా సునీల్ జాదవ్, కార్యదర్శిగా మామిడిపల్లి శ్రీధర్, కోశాధికారిగా నల్లమాసు రాజన్న, సహా కోశాధికారిగా శేగంటి నరేష్, ఉపాధ్యక్షులుగా నార్ల ప్రసాద్, గుంత వినోద్, హనుమాన్ యాదవ్, జ్యోతిరాం పాటిల్, విజయగిరి సదానందం తో పాటు మిగతా కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

**ఇందిరమ్మ రాజ్యంలో ప్రజలకు వైద్య ఖర్చులపై రూ.10,320**

## కోట్ల ఖర్చు ప్రజల సంక్షేమానికి కట్టుబాటైన కాంగ్రెస్ ప్రభుత్వం

**సూర్య యైటింక్లైన్ కాలనీ**



పెద్దపల్లి జూన్ 29 మన అందరి నాయకులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ రామగుండం శాసన సభ్యు లు రాజ్ ఠాగూర్ మక్కాన్ సింగ్ ఆదేశాల మేరకు జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు ఇరికి మహేష్ పర్యవేక్షణలో జరిగిన సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ ఘనతలను వివరించారు.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఇందిరమ్మ రాజ్యం ప్రారంభించి 18 నెలలు పూర్తవుతున్న సందర్భంగా, ప్రజల సంక్షేమానికి అనేక కార్యక్రమాలు అమలు చేస్తోందని ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి సహాయ నిధి (%జవీ=భీ%) ద్వారా ఇప్పటికే 2.83 లక్షల మంది ప్రజలకు వైద్య ఖర్చులకోసం రూ.9,015 కోట్లు విడుదల చేయడం జరిగింది.అలాగే, %ూజ% (లెటర్ ఆఫ్ క్రెడిట్) పథకం ద్వారా 2,500 మంది ప్రజలకు రూ.1,305 కోట్లు ఖర్చు చేశారు. ఇది ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో గత 10 సంవత్సరాల్లో కేవలం రూ.300 నుంచి రూ.400 కోట్లు మాత్రమే ఖర్చు చేసిన సందర్భంతో పోల్చితే, ఇది ఒక రికార్డు స్థాయి అభివృద్ధి.మొత్తంగా ఇప్పటివరకు రూ.10,320 కోట్లు ప్రజలకు వైద్య ఖర్చులుగా అందించడం ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వ సంకల్ప బలాన్ని ప్రతిబింబిస్తుంది. ఇది కేవలం హామీల పరిమితిలో కాకుండా, నేటి ప్రజల అవసరాలను నెరవేర్చే అభివృద్ధి పరిపాలనకు నిదర్శనం.ఈ సందర్భంగా రామగుండం శాసన సభ్యులు రాజ్ ఠాగూర్ మక్కాన్ సింగ్ మాట్లాడుతూ, ఇది ప్రజల ప్రభుత్వంగా, ప్రతి పేదవాడి ఇంటికీ ఆరోగ్య భద్రత అందించే సంకల్పానికి నిదర్శనం. మన రామగుండం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతున్నది. ఇది అందరి సహకారంతో సాధ్యమవుతుంది" అని తెలిపారు.

## మహా న్యూస్ టీవీ ఛానల్ కార్యాలయం పై దాడి హేయమైన చర్య

**- దుండగులను గుర్తించి కఠినంగా శిక్షించాలి**

**- టి యు డబ్ల్యూ జె జిల్లా ఉపాధ్యక్షులు శివప్రసాద్**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



హైదరాబాద్ జూబ్లీహిల్స్ లోని మహా న్యూస్ టీవీ ఛానల్ కార్యాలయం పై శనివారం కొందరు దుండగులు దాడి చేయడం హేయమైన చర్య అని టి యు డబ్ల్యూ జె జిల్లా ఉపాధ్యక్షులు బాలే శివప్రసాద్ ఖండించారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఇలాంటి దాడులు సమర్థనీయం కాదని, అసమర్థుల చర్యని కార్యాలయం బయట నిలిపిన రెండు కార్లను ధ్వంసం చేయడం, తలుపులు పగలగొట్టి దౌర్జన్యంగా లోపలికి ప్రవేశించడం కంప్యూటర్లు కుర్చీలను చిందరవందర చేయడం ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు లాంటిదన్నారు. అడ్డుకోబోయిన ఉద్యోగులను తోసి చానల్ సిఎండి వంశీ ఆచూకీ చెప్పాలని భయపెట్టి భయభ్రాంతులకు గురి చేస్తూ ఆందోళన చేయడం సిగ్గుచేటు అన్నారు. దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మీడియాపై ఎవరు దాడి చేసిన ఉపేక్షించేది లేదని ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని కోరారు.

## రేపాకలో రొండ్ల రెడ్డి సంఘం ఆధ్వర్యంలో పోచమ్మ తల్లి బోనాల జాతర

**సూర్య ఇల్లంతకుంట.**



మండలంలోని రేపాక గ్రామంలో రొండ్ల రెడ్డి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా బోనాల జాతర కార్యక్రమాన్ని జరుపుకు న్నారు.మహిళ భక్తులు బోనాలను నెత్తిన పెట్టుకొని గ్రామంలోపుర వీధుల గుండా డప్పు చప్పుల్ల మధ్య మహిళలు పూనకాలతో, యువకులు నృత్యాలు చేస్తూ పోచమ్మ తల్లి ఆలయం వరకు చేరుకోని, అమ్మవార్లకు నూతన వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలుచేసి, నైవేద్యాన్ని సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.ఈ యేడు వర్షాలు సంవృద్దిగా కురిసేలా, పాడి పంటలు బాగా పండేలా అమ్మవారి చూపు వుండాలని మొక్కుకున్నారు. ఈకార్యక్రమంలో రొండ్ల రెడ్డి సంఘం అధ్యక్షుడు రొండ్ల రామలింగ రెడ్డి, కార్యవర్గ సభ్యులు మాధవరెడ్డి. శ్రీనివాస్ రెడ్డి.వాడే లక్ష్మారెడ్డి.భూపతి రెడ్డి. కిష్టారెడ్డి.ముత్యంరెడ్డి.ఎల్లారెడ్డి. లింగారెడ్డి. రాంరెడ్డి.మధుసూదన్ రెడ్డి. రాజిరెడ్డి.తో పాటు మహిళలు పాల్గొన్నారు

## ఇల్లంతకుంట జాతీయ బిసి సంక్షేమ సంఘ మహిళా కమిటీ ఎన్నిక

**-అధ్యక్షురాలుగా తీగల పుష్పలత,ప్రధాన కార్యదర్శిగా ముత్యం భాగ్యలక్ష్మిలు**


**సూర్య ఇల్లంతకుంట**



ఇల్లంతకుంట మండల జాతీ య బీసీ సంక్షేమ సంఘం మహిళా అధ్యక్షురాలుగా మండలంలోని అనంతారం గ్రామ మాజీ ఎంపీటీసీ సభ్యురాలు తీగల పుష్పలత, నర్సక్కపేట గ్రామానికి చెందిన ప్రధాన కార్యదర్శిగా ముత్యం భాగ్యలక్ష్మి లకు నియామకం చేసినట్లు ఆదివా రం రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు మ్యాకల పర్శరాములు నియా మక పత్రం అందజేశారు. ఈసందర్భంగా పర్శరాములు మాట్లాడు తూ విద్య, ఉద్యోగాల్లో, రాజకీయాల్లో బీసీ లకు రాజ్యాంగబద్ధమైన హక్కులకోసం బీసీ మహిళలే కీలక పాత్ర పోషించాలని కోరారు.ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షులు గుంటి మహేష్, ప్రధాన కార్యదర్శి బత్తిని స్వామి గౌడ్, జిల్లా మహిళా అధ్యక్షురాలు నాగారం కొమురవ్వ, సోషల్ మీడియా వారియర్స్ గడ్డం నరేష్, ఎల్లారెడ్డి పేట మండల అధ్యక్షురాలు బాధ పోచవ్వ తదితర బీసీ నాయకులు పాల్గొన్నారు.

## తక్కళ్ళపల్లి దమ్మ వాడ స్మశాన వాటిక కు బోరు బావి మంజూరు

**సూర్య - కథలాపూర్**



మండలంలోని తక్కల్లపల్లి దమ్మ వాడ స్మశాన వాటిక కు బోరు బావి మంజూరు అయినట్లు ఆదివారం బిసి సెల్ మండల అధ్యక్షుడు అల్లకొండ లింగం గౌడ్ తెలిపారు.వారం రోజుల క్రితం ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ను కలిసి స్మశాన వాటికలో బోరు బావి మంజూరు కావాలని కోరగా వెంటనే స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడి మంజూరు ఇప్పించారని తెలిపారు.ఈ సందర్భంగా ఆయనకు కాంగ్రెస్ పార్టీ నాయకులు,ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

## ఏఐబియస్,యస్ మండల అధ్యక్షులుగా చిరంజీవి నాయక్ ఏకగ్రీవంగా ఎన్నిక

**సూర్య,రాయికల్**



అల్ ఇండియా బంజారా సేవ సంఘ్ కార్యకర్తల సమావేశం శివాజీ ఫంక్షన్ హాల్ రాయికల్ లో జిల్లా అధ్యక్షులు భుక్యా గోవింద్ నాయక్ అధ్యక్షతన నిర్వహించా రు.ఈ సమావేశంలో రాయికల్ మండల శాఖ అధ్యక్షులుగా గుగ్లావత్ చిరంజీవి నాయక్, ప్రధాన కార్యద ర్శిగా భూక్యా శంకర్ నాయక్ లను ఏకగ్రీవంగా ఎన్నిక చేసినట్లు జిల్లా శాఖ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు భుక్యా గోవింద్ నాయక్, బానోత్ రమేష్ నాయక్ లు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ బంజారా జాతి అన్ని రంగంలో వెనుక బడినదని,జాతి ప్రజలకు ఏ సమస్య వచ్చిన ముందు ఉండి పోరాటం చేయాలని కోరారు.రాష్ట్ర ప్రభుత్వం రాయికల్ కేంద్రంగా చేసుకొని గిరిజన ఏజెన్సీ ప్రాంతంగా (ఐ టి డి ఎ)గా ఏర్పాటు చేయాలని కోరారు.ఇట్టి కార్యక్రమంలో భూక్యా రాకేష్ నాయక్, మలోత్ తిరుపతి నాయక్, బానోత్ రవి నాయక్, పల్యా ప్రభాకర్,మలోత్ నరేందర్, అజ్మీరా భూమా నాయక్, పరశురామ్,శ్రీనివాస్,రాజేందర్, సురేష్,భూమా నాయక్,దశరథ్ ,బలరాం తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా హెలెన్ కిల్లర్ 145వ జయంతి వేడుకలు

సూర్య కరీంనగర్



తెలంగాణ రాష్ట్ర ఆంధ ఉద్యోగుల సంఘం (విజ్యుల్లి ఛాలెంజ్ ఎంప్లాయిస్) ఆధ్వర్యంలో, ప్రముఖ మేధావి, విశ్వవిఖ్యాత మానవతావాది మరియు దివ్యాంగుల హక్కుల కోసం పోరాడిన హెలెన్ కిల్లర్145వ జయంతిని కరీంనగర్ లోని టీఎన్జీవోస్ భవనంలో రాష్ట్ర స్థాయిలో ఎంతో ఉత్సాహంగా, ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, డిజేబుల్ వెల్ఫేర్ శాఖ మంత్రి అడ్లూరీ లక్ష్మణ్ కుమార్, తెలంగాణ ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ మారం జగదీశ్వర్, కరీంనగర్ జిల్లా టీఎన్జీవో అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి హాజరైనారు. మంత్రి లక్ష్మణ్ కుమార్ ని, జేఏసీ చైర్మన్ మారం జగదీశ్వర్ టీఎన్జీవో రాష్ట్ర అధ్యక్షులను ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ ని అలాగే ఆర్డీవో మహేష్ గని టీఎన్జీవోల జిల్లా సంఘం ఆధ్వర్యంలో టిఎన్జీవోల సంఘం తరఫున ఘనంగా గజమాలతో, శాలువాలతో సన్మానించారు. అదేవిధంగా టీఎన్జీవో కేంద్ర సంఘంలో కొత్తగా బాధ్యతలు చేపట్టిన సర్దార్ హర్మేందర్ సింగ్, మెన్నేని సందీప్ రావుని సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కే. మహేశ్వర్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు మడిపల్లి కాళీ చరణ్ గౌడ్ కేంద్ర సంఘం నాయకులు నాగుల నరసింహా స్వామి, రాగి శ్రీనివాస్, ప్రభాకర్ రెడ్డి ఉపాధ్యాయులు చంద్రశేఖర్ పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు బొంకురి శంకర్, కార్యదర్శి సత్యనారాయణ జిల్లా కోశాధికారి ముప్పిడి కిరణ్ కుమార్ రెడ్డి,పట్టణ అధ్యక్షులు మారుపాక రాజేష్ భరద్వాజ్ నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కోట రామస్వామి, కార్యదర్శి శంకర్ జిల్లా నాయకులు రమేష్ గౌడ్, అరసవిల్లి రాజేశ్వరరావు, మహేష్, కామ సతీష్, గిరిధర్, వాస్తవి గౌడ్, కొమ్మెర శ్రీనివాస్ రెడ్డి, అజయ్, నారాయణ, నరసయ్య, అస్గరుద్దిన్ తదితరులు పాల్గొన్నారు.

## రజక సంఘ సర్వసభ్య సమావేశం

సూర్య, హుజురాబాద్



హుజురాబాద్ రజక సంఘం సర్వ సభ్య సమావేశం ఆదివారం రజక సంఘం ఆవరణలో జరిగింది. ఈ సందర్భంగా రజక వృత్తి ధరల పెంపుదలకు, మడేలేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి సంఘం తీర్మాణం చేశారు. ఆలయ నిర్మాణానికి ఎంపి టిసిల ఫోరం మాజీ అధ్యక్షులు కొలిపాక శ్రీనివాస్ 50 వేల రూపాయలు, బిజెపి నాయకులు నల్ల సుమన్ 20,116 రూపాయలు, రజక సంఘం నాయకులు కొండపాక శ్రీనివాస్ 15 వేల రూపాయలు, నల్ల బాలరాజ్, కొలిపాక శంకర్, కొలిపాక సారయ్య, నల్ల సదయ్యలు 10 వేల రూపాయ లు విరాళాలు అందించారు. ఈ సందర్భంగా సంఘ నాయకులు మాట్లాడు తూ పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కుల వృత్తుల ధరలు పెంచడం ద్వారా ఆర్థికంగా చేయూత లభిస్తుందని అన్నారు. సంఘ సభ్యులు కలిసి కట్టుగా సమస్యలను పరిష్కరించుకుందామని అన్నారు. సంఘంలోని ప్రతి ఒక్కరికి సంఘం అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు కొలిపాక సారయ్య, కొండపాక శ్రీనివాస్, నల్ల బాల రాజు, గోపు వెంకటేశ్వర్లు, కొలిపాక శ్రీనివాస్, శంకరయ్య, కొండపాక లక్ష్మి, నిమ్మటూరి రమ, రాజేశ్వరి, గోపు శాంత, కుమారి, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా చల్ల హరిశంకర్ ఎన్నిక

సూర్య కరీంనగర్



మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్గా చల్ల హరిశంకర్ హైదరాబాదులోని జలవిహార్‌లో ఆదివారం జరిగిన మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. నియామక పత్రాన్ని మున్నూరు కాపు సంఘం గౌరవ అధ్యక్షులు వద్దిరాజు రవి చంద్ర చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందించారు.ఈ సందర్భంగా మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఎన్నికైన చల్ల హరిశంకర్ మాట్లాడుతా తెలంగాణ రాష్ట్రంలో మున్నూరు కాపులు రాజకీయాలకు అతీతంగా ఐక్యంగా ముందుకు సాగి మున్నూరు కాపు కులాన్ని అన్ని రంగాల లో ముందుకు తీసుకువెళ్లాటానికి కృషి చేస్తా నని అన్నారు. మున్నూరు కాపులందరినీ సంఘటిత పరచి ఒకే తాటి పైకి తీసుక వెళ్తానని.. మున్నూరు కాపుల ఐక్యత కోసం సదస్సులు సమావేశాలు నిర్వహించి మున్నూరు కాపులను చైతన్య పరచటం జరుగుతుందని తెలిపారు. దీనికి సహకరించిన కుల పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు.



## బీజేపీ బీఆర్ఎస్ దొంగాట...

- వార్డుల పునర్విభజనకు అధికార పార్టీకి ఏం సంబంధం
- కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మల్యాల సుజిత్ కుమార్

సూర్య కరీంనగర్



కరీంనగర్ నగరపాలక సంస్థ పాలకవర్గం గడువు ముగియడం తో డివిజన్ హద్దుల కాల పరిమితి చెల్లడంతో ప్రభుత్వం వార్డుల పునర్విభజన జరిపి అందరి అభ్యంతరాలు స్వీకరించి తిరిగి డివిజన్ ల ఏర్పాటు పూర్తి చేయడం జరిగిందని ఇందులో అధికార పార్టీ కి ఏం సంబంధం ఉందని జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు మల్యాల సుజిత్ కుమార్ ప్రతిపక్షాల తీరును తప్పుబట్టారు.ఆదివారం డీసీసీ కార్యాలయంలో మాట్లాడుతూ బీజేపీ బీ ఆర్ ఎస్ నేతలు పారదర్శకంగా ఎన్నికల్లో పాల్గొని గెలిచే దమ్ము లేక కాంగ్రెస్ పార్టీ పై ఆరోపణలు చేస్తున్నారన్నారు. మొన్నటి వరకు పది సంవత్సరాలు బల్దియాలో ఉన్న కార్పొరేటర్ లు మేయర్ బిఆర్ ఎస్ బీజేపీ పార్టీ కి చెందిన వారేనని, ప్రజలను రెండు పార్టీలు స్మార్ట్ సిటీ పేరుతో మోసం చేశారని, వందలకోట్ల నిధుల గోల్ మాల్ చేశారని ఇప్పుడు అదే నేతలు ప్రజలను మభ్యపెట్టడానికి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం డివిజన్ ల ప్రక్రియ పారదర్శకంగా చేయలేదని తప్పుడు ఆరోపణలు చేస్తున్నారన్నారు. యం.ఐ.యం, బి.ఆర్.ఎస్ సంకీర్ణంలోనే బల్దియా మేయర్లుగా పనిచేసిన సర్దార్ రవీందర్ సింగ్, సునీల్ రావు ఇద్దరూ కాంగ్రెస్ పార్టీ వైపు వేలెత్తి చూపిస్తూ వారిరువురు గతం మర్చిపోతున్నారన్నారు. ఇప్పుడు సునీల్ రావు బీజేపీ లో చేరి సర్దార్ రవీందర్ సింగ్ తిరిగి బిఆర్ఎస్‌లో చేరి కుమ్మక్కయ్యి నగరపాలక ఎన్నికల్లో దొంగాట ఆడటానికి సిద్ధమయ్యారని, వీరి వింత చేష్టలను చూసి నగర ప్రజలు నవ్వుకుంటున్నారని ఎద్దేవా చేశారు.

## ఎంఈఎఫ్ నాయకుడు రత్నంకు సన్మానం

సూర్య, హుజురాబాద్



హుజురాబాద్ పట్టణానికి చెందిన డిటిఎఫ్ నాయకులు, రిటైర్డ్ హెచ్ఎం వేల్పుల రత్నంను ఆదివారం ఎంఈఎఫ్ ఆధ్వర్యంలో సన్మానం జరిగింది. జిల్లా కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో మాదిగల కోసం కృషి చేసిన రత్నం ను మంత్రి అడ్లూరి లక్ష్మణ కుమార్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు శాసన సభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ, మంద సామ్యూల్, ఆర్ట్స్ కాలేజ్ ప్రిన్సిపాల్ కాసిం, మాజీ శాసన సభ్యులు ఆరెపల్లి మోహన్ లు సన్మానించారు. రత్నంకు సన్మానం జరగడం పట్ల ఎంఈఎఫ్ నాయకులు మట్టల ప్రకాష్, రెంటాల సుమన్, బోడ మల్లయ్య, ఇమ్మడి దయాకర్, రుద్రారపు వెంకటస్వామి, వెంకటస్వామి, మిడిదొడ్డి సంపత్, ఎర్ర రాజు, మోర సతీష్, వేల్పుల ప్రభాకర్ లు హర్షం వ్యక్తం చేశారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న వాహనాల పట్టివేత

...కేసు నమోదు చేసిన పోలీసులు

సూర్య తిమ్మాపూర్




తిమ్మాపూర్ మండలంలోని రేణుకుంట నుండి అక్రమంగా తరలిస్తున్న పికప్ వెహికల్ ను, మానకొండూర్‌లోని లింగాపూర్ నుండి అక్రమంగా ఇసుకను ఎలాంటి అనుమతి లేకుండా అల్గునూర్ గ్రామానికి తీసుకెళ్తున్న ఇసుక ట్రాక్టర్ను అల్గునూర్ గ్రామ శివారు లో పట్టుకోవడం జరిగింది అని ఎల్ఎండి కాలనీ ఎస్ శ్రీకాంత్ గౌడ్ తెలిపారు.అక్రమ ఇసుక తరలిస్తున్న దున్నపోతుల బాపు, గొర్రె అంజయ్య ,దుదడ అరుణ్ రెడ్డి, మాదాసు సంతోష్ లపై కేసు నమోదు చేయడం జరిగింది.ఇట్టి పట్టుబడిన పికప్ వెహికల్ ను, ట్రాక్టర్ను స్వాధీన పరచుకొని పోలీస్ స్టేషన్ కి తీసుకురావడం జరిగింది.ఎవరైనా అక్రమంగా ఇసుకను తరలించి నాట్లయితే కేసు చెయ్యడం జరుగుతుందని ఎస్ఐ హెచ్చరించారు.

## ఆదర్శనగర్‌లో ఆషాడ మాస బోనాలు

సూర్య కరీంనగర్



ఆదర్శనగర్ శ్రీ రాజరాజేశ్వర స్వామి అభయాంజనేయ స్వామి దేవాలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఆషాడ మాస మైసమ్మ తల్లి బోనాలను ఆదర్శ నగర్ కాలనీవాసులు ఘనంగా నిర్వహించడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ వైద్యుల శ్రీదేవి అంజన్ కుమార్ ఆలయ కమిటీ అభివృద్ధి అధ్యక్షులు మెతుకు కనకయ్య ప్రధాన కార్యదర్శి భూమ్‌రెడ్డి గందె లక్ష్మీనారాయణ జగ్గారెడ్డి ఓ మల య్య జెల్లీ సత్తయ్య మనోహర్ శేఖర్ ఈ శ్రీనివాస్ తోట సత్యం సత్యనారాయణ రామ్రబ్రహ్మం సాగర్ రెడ్డి రామ్మూర్తి గోపి వంశీ కోటి రమేష్ మనోజ్ శ్రీధర్ విట్టల్ రెడ్డి సుగుణమ్మ జయలక్ష్మి ఆనంద జయంతి సుజాత శ్రీవాణి స్వాతి లతా వినోద రమ భారతి సరిత సుజాత రాధిక ఓ రమణ అధిక సంఖ్యలో కాలనీవాసులు పాల్గొన్నరూ.



## ప్రమాదవశాత్తు నీటిలో మునిగి జాలరి మృతి

సూర్య తిమ్మాపూర్

దిగువ మానేరుపురం జలాశయం(డ్యాం)లో చేపలు పడుతూ ప్రమాదవశాత్తు నీటిలో మునిగి మానకొండూరు మండలం ముంజంపల్లి గ్రామానికి చెందిన పిల్లి కనకయ్య (60) మృతి చెందారు. కుటుంబసభ్యులు తెలిపిన ప్రకారం శనివారం రోజున చేపలు పట్టడానికి వెళ్లిన కనకయ్య తిరిగి ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు డ్యామ్ చుట్టుపక్కల ప్రాంతాల పరిశీలించారు. ఆదివారం రోజున కనకయ్య మృతదేహం డ్యాం ఒడ్డుకు కొట్టుకొని వచ్చిందనీ తెలిపారు .కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగిందని ఎల్ఎండి కాలనీ ఎస్ఐ శ్రీకాంత్ గౌడ్ తెలిపారు.

## అమ్మవారి దీవెనలతో ప్రజలు సుఖ సంతోషాలతో జీవించాలి

**పోచమ్మ బోనం ఎత్తుకున్న సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి**

సూర్య కరీంనగర్



రేకుర్తి లోని విజయపురి కాలనీలో ఆషాఢమాసం పోచమ్మ బోనాలలో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పాల్గొని బోనం ఎత్తుకున్నారు.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ అమ్మ వారి దీవెనలతో ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు.ప్రతి సంవత్సరం కరీంనగర్ లో అత్యంత వైభవంగా బోనాల పండుగ ఉత్సవాలు ఘనంగా జరుగుతాయని ఈ ఉత్సవాల్లో అన్ని వర్గాల ప్రజలు పాల్గొని భక్తి శ్రద్ధలతో జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో అస్తపురం రమేష్,అస్తపురం తిరుమల,అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తిపై దాడి..కేసు నమోదు..!

సూర్య గంభీరావుపేట

వ్యక్తిపై కర్రతో దాడి చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఎన్ రమాకాంత్ తెలిపారు. గంభీరావుపేట మండలం దేశాయిపేట గ్రామానికి చెందిన జూపల్లి వెంకట్రావు ఆదివారం తన గేదెలను మేత కోసం ఎగువ మానేరు జలాశయంలో నీటి కోసం తీసుకెళ్లిన సమయంలో, కామారెడ్డి జిల్లా మాచారెడ్డి గ్రామానికి చెందిన దోని కంటి గంగయ్య గేదెలను డ్యామ్ లోపలికి ఎందుకు తీసుకెళ్లావని బూతులు తిడుతూ కర్రతో దాడి చేశాడు. దీంతో బాధితుడి కుమారుడు జూపల్లి నవీన్ రావ్ ఆదివారం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేశామని ఎస్సై రమాకాంత్ తెలిపారు.

## కళ్యాణ లక్ష్మి,సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన మంత్రి అడ్లూరి

సూర్య ఎండపల్లి



అభివృద్ధి సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. ఆదివారం ఎండపల్లి మండల కేంద్రం లోని తాహసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఉమ్మడి వెల్గటూర్ మండలానికి చెందిన 54 లక్షల రూపాయల విలువ గల 54 కళ్యాణ లక్ష్మి చెక్కులను,27 లక్షల 29 వేల 5 వందల రూపాయల విలువ గల 92 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ లబ్ది దారులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాలలో చేయని అభివృద్ధి సంక్షేమాన్ని ప్రజా ప్రభుత్వం18 మాసాలలోనే చేసిందని, అన్నరు. ఈ కార్యక్రమంలో. వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గుండాటి గోపిక జితేందర్ రెడ్డి ,మండల అధికారులు , రాష్ట్ర నాయకులు మద్దుల గోపాల్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి భూసారపు భూమయ్య, గెల్లు శ్రీనివాస్, గాజుల విజయ్ ,గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగ బాధ్యతలకే పదవి విరమణ

**- ఇంటెలిజెన్స్ అడిషనల్ ఎస్పీ గౌస్ బాబా**

**- పదవీ విరమణ చేసిన ఏఎస్సైకి ఘనసన్మానం**

**సూర్య జగిత్యాల**

పదవీ విరమణ వృత్తిలోని బాధ్యతల నుండి తప్పించి బందాలను బలపరుస్తుందని ఇంటెలిజెన్స్ అడిషనల్ ఎస్పీ గౌస్ బాబా అన్నారు. జగిత్యాల జోనల్ ఇంటలిజెన్సీ కార్యాలయంలో పనిచేస్తున్న ఇంటెలిజెన్స్ ఏఎస్సై సింగిరెడ్డి సుధాకర్ రెడ్డి ఇటీవల పదవీ విరమణ చేయగా ఆదివారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో ఇంటెలిజెన్స్ అడిషనల్ ఎస్పీ గౌస్ బాబా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్బంగా అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ ఉద్యోగ జీవితంలో మెజారిటీ కాలం బాధ్యతల నిర్వహణలో ఒత్తిడితో గడుస్తుందని



సుదీర్ఘ కాలం నిబద్ధతతో పనిచేసి పదవీ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో సంతోషంగా గడపాలని ఆయన సూచించారు. కరీంనగర్ రీజినల్ అధికారి, ఇంటెలిజెన్స్ జోనల్ ఇన్స్పెక్టర్ బాణాల రాజేందర్ మాట్లాడుతూ పదవి విరమణ కేవలం ఉద్యోగ జీవితానికేనని పదవి విరమణ అనంతరం కుటుంబాలతో సుఖంగా గడపాలని అన్నారు. అనంతరం పదవి విరమణ చేసిన ఏ ఎస్సై సుధాకర్ రెడ్డి దంపతులను ఇంటెలిజెన్స్ అధికారులు, సిబ్బంది పుష్పగుచ్ఛం అందించి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఇంటెలిజెన్స్ జగిత్యాల జోనల్ పరిధిలో పనిచేసి ఇటీవల బదిలీపై వెళ్లిన హెూంగార్డు పి. శ్రీనివాస్‌ను అధికారులు, సిబ్బంది ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో జోనల్ సబ్ ఇన్స్పెక్టర్ ఏ.వెంకటయ్య, ఇంటెలిజెన్స్ జగిత్యాల నియోజకవర్గ ఇంచార్జ్ వావిలాల గంగాధర్, కార్యాలయ సిబ్బంది బి.వెంకటేశ్వర్లు, మొహమ్మద్ రియాజ్,ధర్మపురి,కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జులు, ఫీల్డ్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# కోరుట్లలో బలమైన శక్తిగా అవతరించిన ఎంఐఎం...

**- ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్చార్జ్, గులాం అహ్మద్ హుస్సేన్**

**సూర్య కోరుట్ల ప్రతినిధి**



రాబోయే స్థానిక సంస్థల, మున్సిపల్ ఎన్నికల్లో ఎంఐఎం పార్టీని జగిత్యాల జిల్లా వ్యాప్తంగా, ముఖ్యంగా కోరుట్ల అసెంబ్లీ నియోజకవర్గంలో నిర్మాణ పరంగా, సంస్థాగతంగా కలిసికట్టుగా ఉండి రెట్టింపుగా బలోపేతం చేస్తే, కోరుట్ల మున్సిపల్ కౌన్సిల్ పై ఆకుపచ్చ జెండా ఎగరడం ఖాయమని ఉమ్మడి ఎంఐఎం పార్టీ జిల్లా ఇన్చార్జ్, కరీంనగర్ నగర అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ అన్నారు. ఆదివారం ఎంఐఎం అధినేత బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ ఆదేశాల మేరకు కోరుట్ల పట్టణంలో ఎంఐఎంలో చేరికల కార్యక్రమానికి హాజరైన గులాం అహ్మద్ హుస్సేన్, ముందుగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఓ ఫంక్షన్ హాల్‌లో ఎంఐఎం పార్టీ పట్టణ అధ్యక్షుడు అబ్దుల్ రఫీ ఆధ్వర్యంలో యువకులు, సీనియర్ సిటిజన్స్, ప్రజలు స్వచ్ఛందంగా ఎంఐఎం పార్టీలో చేరారు. వారందరికీ ఎంఐఎం పార్టీ గులాం అహ్మద్ హుస్సేన్ పార్టీలో చేరిన యువకులకు, పెద్దలకు ఎంఐఎం కండువా వేసి సాధారంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా గులాం అహ్మద్ మాట్లాడుతూ రాబోయే మున్సిపల్ ఎన్నికలే లక్ష్యంగా పార్టీని బలోపేతం చేయాలని కోరారు. స్థానిక సంస్థల, మున్సిపల్ ఎన్నికల్లో ఎంఐఎం, ఏరాజకీయ పార్టీతో పొత్తు పెట్టుకోకుండా, ఎక్కువ స్థానాల్లో పోటీ చేయబోతుందని, కోరుట్లలో కనీసం 15స్థానాల్లో గెలిచి తాము సత్తా చాటుతామని సూత్రప్రాయంగా చెప్పారు. గడచిన రెండు అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపు, ఓటములను నిర్ణయించే శక్తిగా ఎదిగిన ఎంఐఎం పార్టీ, రాబోయే అసెంబ్లీ ఎన్నికల కోసం పార్టీని మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా తమ అధినేత బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ ఆదేశాల మేరకు పనిచేస్తామన్నారు. ఎంఐఎంలో చేరిన వారు టికెట్ ఆశించి రావద్దని పార్టీని బలోపేతం చేయడంతో పాటు పేద ప్రజల సేవే లక్ష్యంగా స్వచ్ఛందంగా ముందుకు వచ్చి కృషి చేయాలని, పార్టీలో చేరినటువంటి నాయకులకు హితబోధ చేశారు. ఉమ్మడి జిల్లాలో మెట్‌పల్లి, రామగుండం, పెద్దపల్లి, జగిత్యాల, గోదావరిఖని, సిరిసిల్ల, హుజురాబాద్, కరీంనగర్ మున్సిపల్ కౌన్సిల్‌ల పరిధిలో తమ అధినేత ఆదేశాల మేరకు విస్తృతంగా ఎంఐఎంలో చేరికలు ఉంటాయన్నారు. ఎంఐఎం ముస్లింల పార్టీ కాదని, దళిత, అణగారిన, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడే పార్టీ అన్నారు. అన్ని వర్గాలను కలుపుకొని సామాజిక న్యాయమే లక్ష్యంగా రాబోయే ఎన్నికల్లో ప్రజల్లోకి వెళతామన్నారు. పార్లమెంట్ వేదికగా బారిష్టర్ అసదుద్దీన్ ఒవైసీ దళిత, పీడితుల పక్షాన పోరాడే నాయకుడన్నారు. ఈసందర్భంగా గులాం అహ్మద్ హుస్సేన్‌కు, కోరుట్ల ఎంఐఎం పట్టణ కమిటీ నాయకులు ఆత్మీయంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల ఎంఐఎం అధ్యక్షుడు అబ్దుల్ రఫీ, మాజీ కౌన్సిలర్ రేష్మ ఫర్జీన్, కార్యదర్శి వాజిద్, నాయకులు హాఫీజ్ ఖురేషీ, రహీం, అఖీల్ మెట్ పల్లి, ఇమ్రాన్ పెద్దపల్లి, రజియుద్దీన్ జగిత్యాల, సురేష్, కరీం, పార్టీలో చేరినవారు ఎస్ఎంసి మాజీ చైర్మన్లు చాంద్ పాషా, నాజీరా నిషాత్, మౌలాన సులేమాన్ ఖాస్మితో పాటు 250మంది చేరారు. పట్టణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## మహా టీవి యాజమాన్యంపై కేసు నమోదు చేయాలి

**- కంచర్ల రవి గౌడ్**

**సూర్య సిరిసిల్ల టౌన్**




కేటీఆర్‌పై ఫేక్ న్యూస్‌లు ప్రచారం చేస్తున్న మహా టీవీ యాజమాన్యంపై కేసు నమోదు చేయాలని బిఆర్ఎస్ నాయకులు కంచర్ల రవి గౌడ్ డిమాండ్ చేశారు.సిరిసిల్ల తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కేటీఆర్‌పై ఫేక్ న్యూస్‌లు ప్రచారం చేస్తున్న మహా టీవీని తీవ్రంగా ఖండిస్తున్నామని ఒక మహా నాయకుడిపై ఇష్టం వచ్చినట్లు ప్రచారం చేయడం తగదని,తెలంగాణ తీసుకొచ్చిన నాయకుని కుటుంబంపై ఇష్టం వచ్చినట్లు ఫేక్ న్యూస్‌లు ప్రచారం చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదని హెచ్చరించారు. తెలంగాణ భవన్ వద్ద విద్యార్థి నేత బిఆర్ఎస్‌వి అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్‌ను అరెస్ట్ చేయడానికి తీవ్రంగా ఖండిస్తున్నామని బిఆర్ఎస్ కార్యకర్తలపై ఎన్ని అక్రమ కేసులు పెట్టినా భయపడే ప్రసక్తే లేదనన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వడ్లూరి సాయికిరణ్, ముద్దం అనిల్ గౌడ్, పోడం వెంకటేశం, నక్క జోహెల్, అక్రమ్, వజ్రల్, కతర్లు పాల్గొన్నారు.

## ఉద్యోగి కుటుంబానికి రూ.1,14,300/- ఆర్థిక సహాయం అందజేత

**సూర్య సెంటినరీ కాలనీ**



ఆర్జీ-2 డివిజన్ ఓసీపీ-3 ప్రాజెక్ట్ లో పనిచేస్తున్న ఈపి ఆపరేటర్ కొత్త తిరుపతి అనారోగ్యంతో ఇటీవల మృతి చెందారు. తోటి ఈపి ఆపరేటర్స్ మృతుడి కుటుంబానికి రూ.114300 వారి కుటుంబానికి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఓసిపి-3 ఫిట్ సెక్రటరీ మొటపలుకుల మహేందర్, ఆపరేటర్స్ చీరాల ప్రసాద్, మామిడి తిరుపతి, మాదాసు సంపత్, మేకల శీను, మారెళ్ళ సంతోష్, శ్రీనివాస్ రెడ్డి, ఆవుల లక్ష్మయ్య, కర్క మల్లయ్య, కుందారపు సతీష్, మార్కు నరేష్, పొట్ల సతీష్, ట్రిప్ మీన్స్ ఎనగందుల ప్రసాద్, ఎంబడి పోచన్న తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే

**సూర్య మల్యాల**



మల్యాలమండల కేంద్రానికి చెందిన గసిగంటి అజయ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా అలాగే నూకపల్లి చెందిన బీణ వేణి పెద్దన్న అనారోగ్యంతో మృతి చెందగా ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆదివారం మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించి ఒక్కొక్కరికి 10 వేల చొప్పున 20వేల ఆర్థిక సహాయం అందజేశారు. అలాగే నూకపల్లి గ్రామంలో కనకట్ల హిమబిందు జడల నరసయ్య నులుగొండ భూమన్న మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. వారి వెంటనే కాంగ్రెస్ నాయకులు బత్తిని శ్రీనివాస్ గౌడ్, ముత్యం శంకర్ గౌడ్, శనిగారపు తిరుపతి, కనకట్ల జలంధర్, బివి రమణ, మల్లేశం, మహిపాల్ రెడ్డి, ప్రశాంత్, వెంకటేష్, ప్రభాకర్, కమలాకర్, నివాస్, ప్రసాద్, మనోజ్ తదితరులు ఉన్నారు.

## వైభవంగా మహంకాళి ఆషాడ బోనాలు ప్రారంభం

**- భక్తులతో కిటకిటలాడిన మహంకాళి దేవాలయం**

**- ఆషాడ మాస బోనాల జాతర**

**సూర్య గంభీరావుపేట**



తెలంగాణ సంస్కృతికి అస్తిత్వానికి ప్రతీకగా నిలిచే ఆషాడ మాస బోనాల సందడి మొదలైంది.గంభీరావుపేట మండల కేంద్రంలో ఘనంగా మహంకాళి ఆషాడ బోనాలు ఆదివారం ప్రారంభమయ్యాయి. మండల కేంద్రంలో గత సంవత్సరం శ్రీ శ్రీ వరలక్ష్మి మహాలక్ష్మి సమేత మహంకాళి అమ్మవారి దేవాలయం ప్రతిష్ట అనంతరం ఈ సంవత్సరం ఆషాడ పవిత్ర మాసాన్ని పురస్కరించుకొని గ్రామంలోని విశ్వకర్మ సంఘం వైశ్య సంఘం బ్రాహ్మణ సంఘం సంయుక్తంగా ఆదివారం మహంకాళి దేవి పోచమ్మ దేవికి బోనాలు సమర్పించారు. డబ్బు చప్పుల మధ్య భక్తిశ్రద్ధలతో అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. మహంకాళి బోనాల జాతర మా శాంతం వరకు అన్ని కులాల వారు అమ్మవార్లకు బోనాలు మొక్కులు చెల్లించుకుంటారని ఆలయ ఉత్సవ నిర్వాణ బృందం తెలిపింది. ఈ సందర్భంగా పురాతన ఆలయాల నిర్మాణ సారథి మల్లు గారి నర్సయ్య గౌడ్ మాట్లాడుతూ గ్రామ ప్రజలను చల్లంగా చూసే మహంకాళి దేవి గ్రామ దేవతల కృపకు పాత్రులయ్యే విధంగా బోనాల పండుగను ప్రజలు జరుపుకుంటారని బోనాల పండుగ ద్వారా మన జీవన సంస్కృతిని పల్లె ప్రజల సమైక్య జీవన శైలికి అన్యోన్యతకు ఆత్మీయతలకు కలసికట్టుగా ఒక పవిత్ర సామూహిక దైవ కార్యక్రమంగా జరుగుతాయని అన్నారు. ఈ ఆషాడ మాసంలో బోనాల పండుగలో భక్తులందరూ భక్తితో పాల్గొనాలని కోరారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**సూర్య సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం కలవచర్ల గ్రామంలోని లక్ష్మీ గార్డెన్‌లో శ్రీ విద్యా భారతి ఉన్నత పాఠశాలలో 2001-2002 పదో తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించడం జరిగింది. చిన్ననాటి గుర్తులను గుర్తు చేసుకొని సంబరాలు చేసుకున్నారు. వివిధ గ్రామాలు పట్టణాల నుంచి వచ్చేసిన వీరందరూ తమ అనుభూతులను పంచుకున్నారు. తమ కుటుంబం గురించి ఒకరికొకరు పరిచయం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణారెడ్డి, మాజీ సర్పంచ్ గంట పద్మ, కరస్పాండెంట్ కేశెట్టి శ్రీనివాస్, టీచర్స్ శ్యాంసుందర్, కుమారస్వామి, నీరజ, రాజేష్ తో పాటు పూర్వ విద్యార్థులు కొప్పుల సునీల్, రాజమౌళి, రమేష్, కృష్ణమూర్తి, స్వాతి, రాజమణి తో పాటు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఊషన్నపల్లి ప్రభుత్వ పాఠశాలకు 40 బెంచీలు అందజేత

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

విశాఖ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఊషన్నపల్లి ఇంగ్లీష్ మీడియం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు 40 బెంచీలు అందజేసినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య తెలిపారు. ఆదివారం ఆయన పిల్లల కోసం ఊషన్నపల్లిలోని పాఠశాల తరగతి గదుల్లో బెంచీలను వేయించారు. ఈ సందర్భంగా ఈర్ల సమ్మయ్య మాట్లాడుతూ పాఠశాల పిల్లలకు బెంచీలు లేకపోవడంతో వారు నేల మీద కూర్చుంటున్నారని, పిల్లలు ఇబ్బంది పడుతున్న విషయాన్ని తెలియజేస్తూ పెద్దపల్లి ఎంపీ, మాజీ ఎంపీ, ప్రస్తుత కార్మిక



శాఖ మంత్రికి లేఖ రాసినట్లు ఆయన తెలిపారు. పాఠశాల పిల్లల ఇబ్బందులను గమనించిన వారు పిల్లల సౌకర్యార్థం విశాఖ చారిటబుల్ ట్రస్ట్ నుంచి ఊషన్నపల్లి ఇంగ్లీష్ మీడియం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు 40 బెంచీలను ఉచితంగా పంపించారు. అడగ్గానే పిల్లల కోసం 40 బెంచీలు పంపించిన విశాఖ చారిటబుల్ ట్రస్ట్ మేనేజింగ్ డైరెక్టర్, మాజీ ఎంపీ, ప్రస్తుత రాష్ట్ర మంత్రి, గడ్డం వివేక్, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణకు ఈర్ల సమ్మయ్య కృతజ్ఞతలు తెలియజేశారు. 40 బెంచీలు మంజూరు చేయడంలో సహకారం అందించిన మిత్రులందరికీ ఆయన ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రభుత్వ పాఠశాల అందరిది. తనకు అందరూ సమానమేనని, పాఠశాల అభివృద్ధికి అన్ని పార్టీలు, వర్గాల సహకారం తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు.



## అబద్ధపు ప్రచారాలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం

**- కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు గూడెపు జనార్ధన్ రెడ్డి**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

అబద్ధపు ప్రచారాలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రజలను మోసం చేస్తుందని బిజెపి కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు గూడెపు జనార్ధన్ రెడ్డి అన్నారు. ఆదివారం కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని రెడ్డి ఫంక్షన్ హాలులో విస్తృత కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అబద్ధపు ప్రచారాలతో గద్దనెక్కి హామీలేను ఎగబెట్టి ప్రజలను అధికారం వచ్చిన తర్వాత మోసం చేసి న్న ప్రభుత్వాన్ని వ్యతిరేకించి భారత జనతా పార్టీ ప్రభుత్వాన్ని ఎన్నుకునే అవకాశం ఉన్నదని కచ్చితంగా భారత జనతా పార్టీ కార్యకర్తలు సర్పంచులుగా, ఎంపీటీసీగా గెలుపొందుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈనెల 4న మండల స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం రెడ్డి ఫంక్షన్ హాల్ లో నిర్వహించడం జరుగుతుందని కార్యకర్తలు అందరూ కూడా సకాలంలో హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో గూడెపు జనార్ధన్ రెడ్డి, కాస గోని నిర్మల,దమ్మని అశోక్, పంజాల సతీష్, ముల్కాజు వెంకటేశ్వర్లు, చల్ల చంద్రమౌళి, రాగుల రాజ్ కుమార్, సకినపల్లి శంకరాచారి, జంగ రాజయ్య,కూస రాజు, గుడ్ల నరేష్, కానుగంటి సతీష్, కొట్టే సతీష్, ఉల్లి రమేష్, ఉయ్యాల గొర్రె ఓదెలు, ఎండి రఫీ, సల్పాల బాలకృష్ణ, రామగిరి మహేందర్, ఏదునూరి వెంకన్న, రాజు, సుదర్శన్, కొట్టే సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ నగర్ తండాలో బీజేపీ రచ్చబండ కార్యక్రమం

**సూర్య యైటింక్లైన్ కాలనీ.**

బీజేపీ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు, 15వ డివిజన్‌లోని రాజీవ్ నగర్ తండాలో రచ్చబండ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమాన్ని మండల అధ్యక్షులు ఆకుల శేషి కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ప్రజా సమస్యలపై చర్చ జరిగిన ఈ సమావేశంలో, స్థానికులు వీధి దీపాలు, డ్రైనేజ్, మంచినీటి సమస్యలపై తాము ఎదుర్కొంటున్న ఇబ్బందులను బీజేపీ నాయకులకు వివరించారు. డివిజన్‌లో గత పదేళ్లుగా ఇదే పరిస్థితి కొనసాగుతోందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. తమ సమస్యలను పరిష్కరించేందుకు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రామగుండం ఇంచార్జి కందుల సంధ్య రాణి, అధికారులతో మాట్లాడి సమస్యలను వివరిస్తూ, వారు స్పందించేలా చేశారు. ఇంకా అనేక సమస్యలు పరిష్కారానికి నోచుకోలేదని, వాటిని జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లనున్నట్లు ఆమె తెలిపారు.ఈ సందర్భంగా మోదీ ప్రభుత్వంలోని 11 ఏళ్ల పాలనలో చేపట్టిన వివిధ సంక్షేమ పథకాల గురించి ప్రజలకు అవగాహన కల్పించబడింది.కార్యక్రమంలో బీజేపీ నాయకులు మూకిరి రాజు, మారేపల్లి శ్రీను, లింగం నాయక్, ఆకుల కుమార్, పొట్ల వెంకటేష్, బాదే క్రాంతికుమార్, దాసరి శ్రీను, అంకం కుమార్, శశాంక్, మంద సాయి ప్రణీత్, అనిల్ కుమార్, దూడపాక కుమార్, గురం సురేష్, రవీందర్ రెడ్డి, నాజమ్మ, బుజ్జమ్మ, సరోజన, నాగవత్ మల్లు నాయక్, భూక్యా ఎర్రయ్య తదితరులు పాల్గొన్నారు.





## తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం ఇవ్వాలి

**- నేడు ఒక్క రోజు రిలే నిరాహార దీక్ష**

**సూర్య, సెంటినరీ కాలనీ**

తెలంగాణ ఉద్యమకారులకు ప్రభుత్వం 250 గజాల ఇంటి స్థలం ఇవ్వాలని అన్నారు. తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ ఆదేశాల మేరకు రామగిరి మండలం సెంటినరీ కాలనీలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో సోమవారం ఒక్క రోజు రిలే నిరాహార దీక్ష చేపట్టడం జరుగుతుందని ఒక ప్రకటనలో తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, 250 గజాల ఇంటి స్థలం ఇచ్చి ఇంటి నిర్మాణానికి పది లక్షల రూపాయలు ఇవ్వాలని, జార?ండ్ రాష్ట్రంలో ఇస్తున్నట్లు పెన్షన్ ఇవ్వాలని, స్వతంత్ర సమర యోధులకు ఇచ్చినట్లు గుర్తింపు కార్డులు ఇచ్చి గౌరవించాలని, బస్సు లో, రైలులో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని, సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల పోరం నాయకులు రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు పోతు జ్యోతి రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు నూనె రాజేశం, పెద్ద పల్లి జిల్లా ఉత్తర తెలంగాణ కన్వీనర్ బత్తుల శంకర్, పెద్దపెల్లి జిల్లా ఉపాధ్యక్షుడు సిరివేరి సుధాకర్, కమాన్పూర్ మండల అధ్యక్షులు దాసరి రామస్వామి, పరంకుశం శ్రీనివాస చారి, నాగుల కృష్ణ, చెలకల జవహర్, తదితర ఉద్యమకారులు పాల్గొన్నారు.



## 9ప్యాకేజీ బాధిత రైతులు ఛలో కలెక్టరేట్ కు పిలుపు

**సూర్య వీర్నపల్లి**

వీర్నపల్లి మండల కేంద్రంలో సమావేశం అయి ఛలో కలెక్టరేట్ కు పిలుపునిచ్చారు ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ....9ప్యాకేజీ పైపులైన్ లో నష్టపోయిన భూమీతో పాటు రైతులకు ఉన్న మొత్తం పట్టాలు గల్లంతు అయ్యాయని తెలియజేశారు,ప్రభుత్వం వెంటనే పట్టాలు కోల్పోయిన రైతులకు పట్టాలు ఇవ్వాలని అలాగే ఈ పంటకు సంధించిన రైతు భరోసా డబ్బులు కూడా రైతుల ఖాతాలో జమ అయేలా అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు,9 ప్యాకేజీలో నష్టపోయినా భూమి మాత్రమే మీ పట్టాలనుండి డిలీట్ అవుతుందని చేప్పిన అధికారులు రైతులకు ఉన్న మొత్తం భూమీ వివరాలతో డిలేట్ కావడంతో పట్టా వివరాలు ఆన్ లైన్ నుండి కూడా పోవడంతో రైతులకు అన్యాయము చేశారని అన్నారు,వీర్నపల్లితో పాటు పాలు గ్రామాల్లో కూడా ఈ సమస్యతో ఇబ్బందులు పడుతున్నారని అన్నారు మండలం వివిధ గ్రామలలో నష్టపోయిన రైతులను కలుపుకొని పెద్దేత్తున సోమవారం కలెక్టర్ కార్యాలయని వెళ్తామని అన్నారు.సోమవారం ఛలో కలెక్టరెట్ ముట్టడికి 9 ప్యాకేజీ బాధిత రైతులు పిలుపునివ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో రైతులు ప్రకాష్, దర్శనల లింబాద్రి,అన్నారం జనార్దన్, లక్ష్మణ్,శేఖర్, మల్లారపు అరుణ్ కుమార్,పిట్ల నాగరాజు,రాజేశం ప్రవీణ్, దేవయ్య, నర్సయ్య,శంకర్ అంజయ్య తదితరులు పాల్గొన్నారు.



## గోపాలరావు పేటలో ఘనంగా పోచమ్మ బోనాలు

**సూర్య రామడుగు**

రామడుగు మండలం గోపాలరావు పేటలో ఆషాడ మాసంసందర్భంగా పోచమ్మ తల్లికి ఎస్సీ కులస్తులు ఘనంగా వేడుకలను జరుపుకున్నారు. ఇంటింటికి బోనం చేసి ధప్పుల చప్పులతో జమడిక మోతలు చేస్తూ ఊరేగింపుగా వెళుతూ పోచమ్మ తల్లికి నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించి బోనాలను సమర్పించారు.. మహిళలు పూనకాలతో అమ్మవారి వేష ధారణలోతూగుతూ బోనం ఎత్తుకొని ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు కులస్తులు పాల్గొన్నారు..



## మోడీ మన్‌కీ బాత్ ను వీక్షించిన బిజెపి శ్రేణులు

**- వీక్షించిన జాడి బాల్ రెడ్డి**

**సూర్య కొత్తపల్లి**

మన దేశ ప్రధాని నరేంద్ర మోడీ 123వ మన్ కి బాత్ కార్యక్రమం 59వ డివిజన్ జ్యోతి నగర్ లోని 164 పోలింగ్ అధ్యక్షురాలు పెద్ది లావణ్య ఆధ్వర్యంలో నిర్వహించారు, ఈ కార్యక్రమంలో మోడీ విలువైన సందేశాన్ని టీవీ ద్వారా వీక్షించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వెస్ట్ జోన్ కన్వీనర్ జాడి బాల్ రెడ్డి,బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు రెడ్డెడ్డి శ్రీనివాస్ (బాలు) హాజరై బాల్ రెడ్డి గారు మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ భారతదేశంలోని ఒక్కొక్క రాష్ట్రంలో ప్రత్యేకంగా తయారు చేయబడిన కలల గురించి గానీ ఉత్పత్తుల గురించి వివరించారు. ప్రతి నెల చివరి ఆదివారంలో మన్ కీ బాత్ ప్రోగ్రామ్ ను ప్రతి ఒక్కరు వీక్షించాలి.ఈ కార్యక్రమంలో 162 పోలింగ్ బూత్ అధ్యక్షురాలు నేరెళ్ల ధనలక్ష్మి, 166వ పోలింగ్ బూత్ అధ్యక్షులు దయ్యాల కరుణాకర్, డివిజన్ బిజెపి నాయకులు రాగి సత్యనారాయణ, వోల్లెం సంజీవ్ కుమార్, దయ్యాల అశోక్ కుమార్, కర్రే రాజ మల్లయ్య, పెద్ది లక్ష్మీనారాయణ, గుడిసె రాజయ్య, దయ్యాల సంజీవ్ కుమార్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు,

## శివాజీ నగర్ డైలీ మార్కెట్ అభివృద్ధి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

**సూర్య-గోదావరిఖని:**

పట్టణంలోని శివాజీ నగర్ డైలీ మార్కెట్ అభివృద్ధి పనులను శనివారం రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ పరిశీలించారు. టి.యు.ఎఫ్.ఐ.డి.సి ద్వారా మంజూరైన రూ.2.50 కోట్లతో చేపడుతున్న అభివృద్ధి పనులను ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా రాజ్ ఠాగూర్ మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో రామగుండం నియోజకవర్గంలో పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నట్లు వివరించారు. ఈ నిధులతో రోడ్లు, డ్రైన్ లు, షెడ్ల నిర్మాణం జరుగుతుందని తెలిపారు. ప్రజలకు మెరుగైన వాణిజ్య వాతావరణం అందించేందుకు తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. పనులు నాణ్యతతో, వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఎమ్మెల్యే సూచనలు చేశారు. అనంతరం రామగుండం బి-పవర్ హౌస్ వద్దగల ధనుర్ భాణ రామాంజనేయ స్వామి విగ్రహ నిర్మాణ ప్రదేశాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఆయన సతీమణి మనాలి ఠాకూర్ సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు.